VISALAANDHRA Phone 5301 ఉదయం ★★ Regd No. H. 201

విశాలాంధ్ర

నంపుటి 18 నంచిక 340] విజయవాడ 17—3—1969 సోమవారం [4 పేజీలు 12 పై.

"విశాలాంధ్ర" సర్క్యులేషన్ పెంపుదల

ఉద్యమం నందర్భంగా ఫిబ్రవరి 15 నుండి మార్చి 31 వరకు "విశాలాంధ్ర" చందా ప్రత్యేక తగ్గింపు రేట్లు

	ఏజంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 40–00	....	రు. 55–00
6 నెలలకు	20–00	....	28–00
3 నెలలకు	11–00	....	14–00
నెలకు	3–75	....	5–00

జమ్మూకు సాదిక్ పయనం

న్యూఢిల్లీ. మార్చి 16

ఢిల్లీలో ప్రధాని ఇందిరాగాంధీతోను, కాంగ్రెసు అధ్యక్షుడితోను సంప్రతింపులు పూర్తిచేసుకుని నేటి సాయంత్రం ప్రత్యేక విమానంలో జమ్మూ-కాశ్మీరు ముఖ్యమంత్రి శ్రీ సాదిక్, శ్రీ సయ్యద్ ఖాసిం జమ్మూ బయలు దేరుతారు.

ఢిల్లీ విడిచిపెట్టడానికి ముందు సాదిక్ హోం మంత్రి శ్రీచవన్‌ను కలుసుకుంటారు.

పశ్చిమ పాకిస్తాన్ గవర్నరు మహమ్మద్ మూసా పదవీచ్యుతి

త్వరలో తూర్పు పాకిస్తాన్ గవర్నర్ తొలగింపు; ప్రతిపక్షాల కోర్కెకు అధ్యక్షుడు అయూబ్ ఖాన్ సమ్మతి

అగ్ని గుండాలలో రాగి, సీసం నిధులు

22 కిలో మీటర్ల ప్రాంతంలో వున్నట్లు భారత భూగర్భశాఖ వెల్లడి

న్యూఢిల్లీ. మార్చి 16

గుంటూరుజిల్లాలోని అగ్నిగుండాల ప్రాంతంలో 22 కిలో మీటర్ల పొడవు రాగి, సీసం నిధులున్నాయని భారత భూగర్భ శాఖ పరిశోధనలో తేలింది.

రాగి, సీసంతోపాటు యిక్కడ లభించిన ఖనిజంలో వెండి, కోబాల్టు, ఆర్సెనిక్, నికెల్ కూడా వున్నదని ప్రయోగంలో తేలింది.

ఈ ప్రాంతంలో 1958 నుండి భారత భూగర్భశాఖ పరిశోధన జరుపుతోంది. ఇంత వరకు 50,000 మీటర్ల డ్రిల్లింగ్ పని ఖనిజాల అన్వేషణ నిమిత్తం ఈ ప్రాంతంలో జరిగింది.

ఈ ప్రాంతంలో ప్రధానంగా మూడుచోట్ల అనగా నల్లకొండ వద్ద రాగి నిధులు, బండల మోటువద్ద సీసం, రాగి నిధులు, దాకొండ వద్ద రాగి, సీసంనిధులు వున్నాయని డ్రిల్లింగ్ తదితర సర్వేల ద్వారా భూగర్భశాఖ కనుగొన్నది.

పురాతన కాలంలోకూడా రాగి, సీసం, నిధులను వెలికితీసేపని జరిగినట్లు ఆధారాలు లభించాయి.

ఈ మూడు ప్రాంతాల్లో మొత్తం రాగి, సీసం, ఖనిజం 167 లక్షల టన్నులు లభిస్తుందని అంచనా వేశారు.

రోజుకు 500 టన్నుల సీసం ఉత్పత్తి చేయాలని హిందుస్తాన్ కాపర్ కంపెనీ ప్రతిపాదనలో వుంది.

ఖనిజాల అన్వేషణ సందర్భంగా లభించే రు. 25 లక్షల టన్నుల ముడిపదార్థాలను కూడా శుద్ధి చేయాలనే ప్రాయోగిక పథకం కూడా పై ప్రతిపాదనలో యిమిడి వుంది.

ఈ మొత్తం పథకానికి, ఖనిజాన్ని శుద్ధి చేయటంతో సహా రు 5.68 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా.

1969-70 బడ్జెట్‌లో హిందుస్తాన్ కాపర్ కంపెనీకి యిందు నిమిత్తం రు. 10 లక్షలు కేటాయించబడ్డాయి.

నెహ్రూ కాంస్యవిగ్రహం ఆవిష్కరణ

హైదరాబాదు, మార్చి 16

ఇక్కడి ఆలిండియా సెంటర్‌లో 9 అడుగులు గల జవహర్‌లాల్ నెహ్రూ కాంస్య విగ్రహాన్ని నేడు రాష్ట్రగవర్నర్ ఆవిష్కరించారు.

ఈ విగ్రహానికి రు. 44 వేల 5 వందలు ఖర్చు అయినాయి.

గుణదల వద్ద విద్యార్థి హత్య

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, మార్చి 16

నేటి తెల్లవారు ఝామున 3.30 గంటల ప్రాంతంలో విజయవాడ గుణదలవద్ద ఒక ఐ. టి. ఐ. విద్యార్థి హత్యచేయబడ్డాడు. అతడి తల్లికి గాయాలు తగిలాయి.

ఈ విద్యార్థి పేరు పి. సుభాష్ చంద్రబోసు. తన తల్లితో కలసి రామవరప్పాడు రైల్వే స్టేషన్‌కు గుడివాడ వైపు వెళ్ళే రైలులో వెళ్ళేందుకు వెళుతున్నాడనీ, దారిలో ఒక వ్యక్తి అడ్డగించి ఆ స్త్రీ వద్ద ఉన్న నగలు లాగుకొనబోగా వారు ప్రతిఘటించారనీ అప్పుడు ఆ వ్యక్తి ఈ విద్యార్థిని పొడిచాడనీ తెలుస్తున్నది.

ఈ విద్యార్థి విజయవాడ ఐ. టి. ఐ. లో చదువు తున్నాడని తెలుస్తున్నది. ఇతడికి ప్రధానమైన గాయాలన్నీ వీపుపైనే తగిలాయి. కత్తిపోటుకుగురై అతడు అక్కడే మరణించాడు.

ఈ ఐ. టి. ఐ. విద్యార్థి వయస్సు 20 సంవత్సరాలుంటుంది. అతను కైకలూరు ప్రాంతానికి చెందిన వాడని తెలుస్తున్నది. ఇతర వివరాలు ఇంకా అందలేదు

గుణదల ప్రాంతంలో నిర్జనంగా వున్న ప్రదేశంలో ఈ హత్య జరిగింది. తల్లి కేకలు విని చుట్టుపక్కల ప్రాంతాల నుండి ప్రజలు వచ్చేసరికి ఆ వ్యక్తి పారిపోయాడు. ఆ వ్యక్తి పొట్టిగా, దృఢంగా ఉన్నాడనీ, కాకిమసుగులు వేసుకున్నాడనీ తెలుగువాడు కాకపోవచ్చుననీ అనుకుంటున్నారు.

హైద్రాబాద్ వద్ద వైమానిక స్కూలు

పౌరవైమానిక డైరెక్టర్ జనరల్ అభ్యర్థన

న్యూఢిల్లీ, మార్చి 16

హైద్రాబాద్‌లోని నాదర్గుల్ వద్ద 50 సీట్లతో వైమానిక పారశాల తక్షణమే ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతయినా వున్నదని కేంద్ర ప్రభుత్వాన్ని పౌర వైమానిక డైరెక్టర్ జనరల్ కాప్టన్ జి. సి. ఆర్య నాయకత్వానగల సంఘం కోరింది.

వ్యాపార అవసరాలకు యితరత్రా పనుల యోగదేందుకు పైలెట్ శిక్షణను ఉద్దేశించి ఈ కోరిక వెల్లడించడం జరిగింది

ఇంతవరకు మన దేశంలో 24 ట్రైయింగ్ క్లబ్బులు వ్యాపార సంస్థలకు, ప్రామాణికమైన లైసెన్సులు యిస్తున్నాయి.

ట్రైయింగ్ క్లబ్బులలో శిక్షణ పొందుతున్నవాడు. ప్రామాణికంగా లేరనీ, అందులోని కొన్నింటికి అవసరమైన పరికరాలు, అధ్యాపకులను సమకూర్చిన లాభంలేదనీ, ప్రస్తుత వాణిజ్య అవసరాల దృష్ట్యా ప్రభుత్వ ఖర్చుతో ఈ పారశాలను ఏర్పాటు చేయాలని ఈ కమిటీ కోరింది.

ఢాకాకు సైన్యం తరలింపు

రావల్పిండి, మార్చి 16

పశ్చిమ పాకిస్తాన్ గవర్నర్ పదవి నుంచి జనరల్ మహమ్మద్ మూసాను తొలగించి ఆ స్థానంలో యూసఫ్ హారూన్‌ను నియమించాలన్న ప్రతిపక్షాల మరొక ప్రధాన కోర్కెను అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నేడు అంగీకరించారు.

కొలది రోజులలో తూర్పు పాకిస్తాన్ గవర్నర్‌నుకూడా తొలగించవచ్చునని తెలుస్తోంది.

తూర్పు పాకిస్తాన్‌లో ప్రజా ఉద్యమాన్ని అణచడానికి పాకిస్తాన్ ప్రభుత్వం నేడు సైన్యాన్ని తరలించింది.

55 సంవత్సరాల వయస్సు గల వృద్ధ సమస్యగా తోసివేయబడిన జనరల్ ముసా రాజీనామా చేశారు. కరాచీలో ప్రముఖ వాణిజ్య వేత్త అయిన యూసఫ్ హారూన్ వచ్చే గురువారంనాడు పశ్చిమ పాకిస్తాన్ గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేస్తారని రావల్పిండిలో అధికార రీత్యా ప్రకటించబడింది.

కొందరోజులలో తూర్పు పాకిస్తాన్ గవర్నర్ అబ్దుల్ మొనెమ్‌ఖాన్ కూడా తొలగింపబడవచ్చని భావించబడుతుంది.

గత నవంబరు నుంచి పాకిస్తాన్‌లో జరిగిన అంతర్యుద్ధంలో 150 మంది ప్రాణాలు కోల్పోవటాన్ని కేవలం శాంతి భద్రతల

(మిగతా 2 వ పేజీలో)

పదవీ విరమణకై కనుంగో అభ్యర్థన

న్యూఢిల్లీ, మార్చి 16

అతి తొందరగా తనను గవర్నర్ పదవి నుండి విడుదల చేయాలని బిహార్ గవర్నర్ శ్రీ విద్యానంద కనుంగో ప్రధానికి వర్తమానం పంపారని తెలియవచ్చింది.

శ్రీ కనుంగో రాష్ట్రపతికి రాజీనామా సమర్పించలేదని అధికార వర్గాలవారి ద్వారా తెలియవచ్చింది.

అనారోగ్య కారణంగా ఆయన పదవీ విరమణ చేయవలసొస్తున్నట్లు వెల్లడైంది.

శ్రీ ధర్మవీర సమస్య

బెంగాల్ గవర్నర్ ధర్మవీర మార్చు విషయం రెండుమూడు రోజుల్లో నిర్ణయించడం తీసుకుంటారని తెలియవచ్చింది.

తమిళనాడులో మద్యనిషేధం ఎత్తివేత

కేంద్రం సహాయాన్ని యిచ్చేందుకు [illegible]

మద్రాసు, మార్చి 15

మద్య నిషేధ విధానాలను పటిష్టవంతంగా అమలుపరిచేందుకు కేంద్రప్రభుత్వం సహాయం చేసేందుకు నిరాకరించినట్లయితే, రాష్ట్ర ప్రభుత్వం మద్య నిషేధ విధానాన్ని విరమిస్తుందని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ యం. కరుణానిధి అన్నారు.

పోలీసు గ్రూంట్లపై కోసన సభలో జరిగిన చర్చకు సమాధానమిస్తూ, మద్యనిషేధంపై గాంధీ విధానాలను అమలు పరుస్తున్నప్పటికీ, కేంద్రప్రభుత్వం సహాయాన్ని నిరాకరిస్తున్నదని శ్రీ కరుణానిధి అన్నారు.

రాష్ట్రప్రభుత్వానికి రు.40 కోట్ల పన్నులు, అప్పులు బకాయి

హైదరాబాదు, మార్చి 16

ప్రభుత్వానికి రావలసిన అప్పులు, పన్నుల బకాయిలు, ప్రభుత్వ శాఖల్లో పెద్దఎత్తున పేరుకపోయాయని వీని మొత్తం రు. 40 కోట్లకు వుంటుందని 1969 ఆడిట్ రిపోర్టులో వెల్లడైంది.

రాష్ట్ర రెవిన్యూమంత్రి లెక్కప్రకారం గత ఆర్థిక సంవత్సరాంతం వరకు రు 18.44 కోట్లు భూమిశిస్తు బకాయిలు. తక్కావి. రదితర వ్యవసాయ బకాయిలు రు 3.51 కోట్లు వున్నాయి.

కేంద్ర అమ్మకం పన్నుతోసహా మొత్తం అమ్మకం పన్ను బకాయిలు రు 5.62 కోట్లు వుంటాయని, యిందులో కొన్ని 1943.44 సంవత్సరానికి ముందువున్న బకాయిలు కూడ కలిసాయని ఆడిట్ నివేదిక తెలుపుతోంది.

హైదరాబాద్ నీటి సరఫరా డివిజన్‌కు రావలసిన బకాయిలు రు 1.09 కోట్లు వున్నాయనీ. అందులో మూడవ వంతు ప్రభుత్వ శాఖలే యివ్వవలసి వుందని తెలియవచ్చింది.

రాష్ట్ర ఎక్సైజు బకాయిలు రు 4.47 కోట్లకు పెరిగాయి. వినోదపుపన్ను, అటవీ శాఖకు రావలసిన బాకీలు రు 0.35 కోట్లు వున్నాయి.

ప్రభుత్వ సిబ్బంది ప్రభుత్వం వాటాలున్న సంస్థలకు. ప్రైవేటు పరిశ్రమలకు రు. 201.24 కోట్లు అప్పుగానూ, అడ్వాన్సుగానూ యివ్వటం జరిగింది. ఇందులో రు 4.07 కోట్లు మున్సిపాలిటీలు, స్థానిక సంస్థలు బకాయి పడ్డాయి.

ప్రభుత్వం సర్వే చేసిన భూములకు భూమాయందులు చెల్లించవలసిన బకాయిలు రు 0.80 కోట్లు వున్నాయి.

జాతీయ స్కాలర్‌షిప్పు అప్పు పథకం క్రింద యిచ్చినవి రు 1.23 కోట్లు వున్నాయి. అందులో రు 0.05 కోట్లు బకాయిపడ్డాయి.

ముసాయిదా సంఘ నివేదిక పూర్తి

ప్రపంచ కమ్యూనిస్టు దేశాల మహాసభ సందర్భంగా

న్యూఢిల్లీ, మార్చి 15

కమ్యూనిస్టు అగ్రదేశాల సమావేశానికి ముసాయిదా రచనా సంఘం మాస్కోలో తయారుచేస్తున్న ముసాయిదా తయారీ నిన్న రాత్రి పూర్తి అయినట్లు మాస్కో వార్తల ద్వారా తెలియవచ్చినట్లు ఇక్ వార్తాసంస్థ ప్రకటించింది

సన్నాహక సంఘం గత సంవత్సరం బుడాపెస్టులో సమావేశం అయింది. తిరిగి మాస్కోలో సోమవారం జరుగుతుంది. ప్రపంచ కమ్యూనిస్టుదేశాల సన్నాహక సభకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించేందుకు యీ సమావేశం జరుగుతోంది.

కమ్యూనిస్టు దేశాల మహాసభకు హాజరు కారాదని యుగోస్లావియా నిర్ణయించింది.

బుడాపెస్టు, మార్చి 15

వార్సా సందిదేశాల రక్షణ వ్యవస్థను మరింతగా పటిష్టవంతం చేయాలని చెకోస్లొవేకియా జాతీయ సంఘటన అధ్యక్షులు నికోగెసీ నిర్వాన్, హంగేరీసర్వజన సమితి సంపర్భంగా యిక్కడ జారీ చేసిన ఒక ప్రకటనలో తెలియజేశారు.

అభివృద్ధి పథకాల ప్రహసనం

— ఇటీవలి సర్వేలో వెల్లడి

హైద్రాబాద్, మార్చి 16

మనదేశంలో గ్రామీణ ప్రాంతాలల్లో నివసిస్తున్న ముగ్గురిలో ఒక పురుషునికీ, సగంమంది స్త్రీలకు సామాజిక అభివృద్ధి పథకాలు అంటే ఏమిటో తెలియని వారున్నారని, ఇటీవల దేశవ్యాపితంగా జరిపిన సర్వేలో తేలింది.

పంచాయతీరాజ్, సామాజిక అభివృద్ధి పథకాలపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకునే వుద్దేశంతో సామాజిక అభివృద్ధి జాతీయసంస్థ సర్వే జరిపి ఈ నిజాలు తెలుసుకున్నది.

ఈ సర్వేలో 16 రాష్ట్రాలలో 365 గ్రామాలలోని 7224 మందిని కమిటీ ఇంటర్వ్యూ చేసింది

సామాజిక అభివృద్ధి పథకాలలో గణనీయ సంఖ్యలో నాయకులుగానీ, స్త్రీ, పురుషులుగానీ పాల్గొనటంలేదని తెలియ వచ్చింది.

ఇంటర్వ్యూ యిచ్చినవారిలో 60 శాతం కన్నా ఎక్కువమంది. ఈ పథకాలవల్ల మీద జనం లాభ పడడం లేదని తెలిపారు. భూమిగల రైతులు మాత్రమే దీనివల్ల లాభపడుతున్నారని సామాన్య అభిప్రాయం వుంది.

సర్వే కమిటీలో శ్రీయుతులు లలిత్ కె. సేన్, వి. ఎల్. గయక్వాడ్, జి. ఎల్. వర్మా వున్నారు.

రాష్ట్రపతికి తమిళనాడు నాయకుల తంతి

పుదుచ్చేరి మంత్రివర్గం పని ప్రారంభ విషయమై

మద్రాసు, మార్చి 16

పుదుచ్చేరిలో డి. ఎం. కె., కమ్యూనిస్టు పార్టీ సంయుక్త మంత్రివర్గం తొందరగా పని ప్రారంభించే అవకాశాలు కల్పించాలని డి. ఎం. కె. నాయకులు శ్రీ ఎ. వి. నటరాజన్, కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఎం. కళ్యాణ సుందరమ్ నేడు రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్‌కు తంతి పంపారు.

డి. ఎమ్. కె. కమ్యూనిస్టు పార్టీలకు 30 మంది గల పుదుచ్చేరి శాసనసభలో 19 సభ్యుల మద్దతు వుంది. ఈనెల 14వ తేదీన కమ్యూనిస్టు, డి. ఎం. కె. నాయకులు గవర్నర్‌కు శ్రీ ఫరూక్ మరికార్ ముఖ్యమంత్రిగా తాము సమర్పించారు. ఈ విషయంలో జరుగుతున్న జాప్యం మూలంగా పుదుచ్చేరి తమిళనాడుప్రజల్లో ఆందోళనను కారణభూత మౌతున్నది అని ఆ తంతిలో వుంది.

తంతికాపీలను కోకసభలోని డి. ఎం. కె సభ్యుడు శ్రీ అంబాజగన్, రాజ్యసభలోని కమ్యూనిస్టు నాయకులు శ్రీ భూపేష్‌గుప్తాకు పంపారు.

ఇడిక్కి ప్రాజెక్టుకు కేంద్ర రుణం

న్యూఢిల్లీ, మార్చి 16

కేరళలోని ఇడిక్కి జలవిద్యుత్ ప్రాజెక్టుకు 1968-69 సంవత్సరంలో ఖర్చుల నిమిత్తం కేంద్రం రు. 21.25 కోట్లు మంజూరు చేసింది.

ఈ అప్పును 20 సంవత్సరాలలో 15 సాంవత్సరిక సరిసమాన వాయిదాలపై తీర్చే పద్ధతిని మంజూరు చేయుట జరిగింది. దానికి వడ్డీ సంవత్సరానికి రు 5¾ లు చెల్లించాలి. 1967-68 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు కేరళ ప్రభుత్వానికి ప్రాజెక్టు నిర్మాణానికై రు 13.15 కోట్లు మంజూరు చేయుట జరిగింది.

శంకర్స్ వీక్లీ బాల బాలికల చిత్రలేఖనం పోటీలు

న్యూఢిల్లీ, మార్చి 16

5 నుండి 16 సంవత్సరాల వయసుగల బాల బాలికలు దాదాపు 15 వేలమంది రంగు రంగుల పటాలను పట్టుకుని శంకర్స్ వీక్లీ అంతర్జాతీయ బాల బాలికల చిత్రలేఖనం పోటీలో పాల్గొన్నారు. భారతదేశంలోని విదేశీ అధికారుల విడిదులు వందలాదిగా ఈ పోటీకి ఆకర్షింపబడ్డారు.

4 రకాల చిత్రపటాలు పోటీలో వున్నాయి. చంటిబిడ్డను నిద్రకొట్టడం దగ్గర నుండి తండ్రులోక యుద్ధరకు చిత్రపటాలు రచింపబడ్డాయి. 5 సంవత్సరాల పిల్లలు ఏమీ చేయాలో తోచక తమ ముఖాలకు రంగు పులుముకున్నారు.

మంచి చిత్రకారులకు 400 పైగా బహుమతులు పంచబడతాయి. ఫలితాలు ఏప్రియల్ 10 వ తేదీన ప్రకటిస్తారు.

బొగ్గు రవాణాలో భారత రైల్వేల రికార్డు

న్యూఢిల్లీ, మార్చి 16

భారత రైల్వేలు ఈ సంవత్సరం ఫిబ్రవరి నెలలో అధికంగా బొగ్గును రవాణాచేసి రికార్డును స్థాపించాయి. ఈ సంవత్సరము ఫిబ్రవరిలో 8.714 వాగన్ల బొగ్గును రవాణా చేశాయి. గత సంవత్సరం అదే కాలంలో 7,931 వాగన్లు మాత్రమే రవాణా చేశాయి.

బెంగాల్, బీహార్ బొగ్గుగనుల ప్రాంతం నుండి ఎక్కువ రవాణా జరిగింది. అక్కడనే భారత రైల్వేలు రికార్డు స్థాపించాయి 69 ఫిబ్రవరి నెలలో దేశం మొత్తం మీద 61,700 వాగన్లు రవాణా కాగా గత సంవత్సరం అదే నెలలో 28,700 మాత్రమే రవాణా అయింది.

మహారాష్ట్రలో చక్కెర ఫ్యాక్టరీ

శ్రీ చవాన్ ప్రారంభోత్సవం

బొంబాయి, మార్చి 15

రు 2.35 కోట్ల వ్యయంతో నిర్మించిన కలాంబర్ (బొంబాయికి 25 మైళ్ళదూరంలో వున్న) సహకార చక్కెర ఫ్యాక్టరీకి కేంద్ర దేశీయాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు ప్రారంభోత్సవం చేశారు. మొదటగా యీ ఫ్యాక్టరీ 1250 సంచుల చక్కెర సుత్పత్తి చేస్తుంది. క్రమేణా అది 2,000 సంచులవరకు ఉత్పత్తి చేయగలదు.

నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద

తెలంగాణా ప్రాంతంలో ఆయకట్టు అభివృద్ధి

శాసనమండలిలో ముఖ్యమంత్రి హామీ

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, మార్చి 16

నాగార్జునసాగర్ ఎడమకాలువ క్రింద తెలంగాణా ప్రాంతంలో అవకాశ మున్నంతమేరకు తప్పనిసరిగా నీరు అందించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని నిన్న శాసన మండలిలో కమ్యూనిస్టు నాయకులు శ్రీ వై. వి. కృష్ణారావు ప్రశ్నకు జవాబుగా ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు.

రైతులు బావులకు వాడుతున్న మోటార్లకు 2½ లక్షలు యిటీవల మంజూరు చేశామని చెప్పారు.

హార్స్‌పవర్‌కి సంబంధించిన కనీస ఛార్జీ విషయమై పునఃపరిశీలించడానికి విద్యుత్ బోర్డుతో శాసనసభ్యుల సమావేశాన్ని ఏర్పాటు చేస్తానని కూడా ముఖ్యమంత్రి చెప్పారు.

శాసనమండలి బడ్జెట్ చర్చలపై జరిగిన చర్చకు ముఖ్యమంత్రి జవాబిచ్చిన సందర్భంగా పై సమాధానాలు చెప్పారు.

ప్రతి జిల్లాకు మంచినీటి సరఫరాకు నిమిత్తం రు 20 లక్షలు కేటాయించడం జరిగిందని ముఖ్యమంత్రి సమాధానం అనంతరం శ్రీ వై. వి. కృష్ణారావు మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఎడమ కాలువక్రింద ప్రాజెక్టు రిపోర్టులో ఉద్దేశించిన విధంగా తెలంగాణాలో ఆయకట్టు అభివృద్ధి చెందలేదన్నారు. సాగర్ క్రిందకు వచ్చిన విస్తీర్ణం బాగా తగ్గిపోయిందనీ, మైన్ కాలవ మార్గాన్ని సిటీ వంపిక్ ఎలయిన్‌మెంట్‌కు మార్చివేయడమే ఇందుకు ప్రధాన కారణమనీ, ప్రజాసీకంలో రకరకాలుగా చర్చ జరుగుతున్నదనీ దీనికి సంబంధించిన యథార్థ విషయాల గురించి రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 18వ తేదీలో స్పష్టమైన ప్రకటన చేయాలని శ్రీ వై. వి. కృష్ణారావు

[మిగతా 2 వ పేజీలో]

ఆంధ్రప్రాంత గ్రామోద్యోగుల పని నిరాకరణ ఉద్యమం

సాగించాలని విజయవాడ మహాసభ నిర్ణయం

విజయవాడ, మార్చి 16

గ్రామోద్యోగులను రిట్రెంచ్ చేయాలని రెవిన్యూ బోర్డు గావించిన ఉత్తర్వును ఉపసంహరించాలని, గ్రామోద్యోగుల సర్వీసు ఎస్టిమేటులను మెరుగుపర్చి వేతనం, కరువుభత్యం పెంచాలనీ డిమాండ్ చేస్తూ తమ సమస్యలు తీరే పర్యంతం నిరవధికంగా పని నిరాకరణ ఉద్యమాన్ని ప్రారంభించాలని ఆంధ్ర ప్రాంతంలోని 9 జిల్లాలకు చెందిన గ్రామోద్యోగుల ప్రతినిధుల మహాసభలో నిన్న ఇక్కడ తీర్మానించారు.

కార్యదర్శి శ్రీ త్రోణంరాజు సత్యనారాయణ విశాలాంధ్ర విలేకరితో మాట్లాడుతూ రెవిన్యూ బోర్డు ఉత్తర్వుమూలంగా తెలంగాణాప్రాంతంలోనే హెచ్చుమంది గ్రామోద్యోగులు తొలగింపబడటానికి ఆస్కారముందనీ, కొబట్టి వారుకూడా ఈ ఆందోళనలో చేరే అవకాశముందనీ తెలిపారు.

ఈ నెల 26న విజయవాడలో తెలంగాణా ఆంధ్రప్రాంతాల గ్రామోద్యోగుల సంయుక్త ఫెడరేషన్ కార్యవర్గ సమావేశం జరపాలని యోచిస్తున్నట్లు తెలిపారు.

రాష్ట్రసంఘం అధ్యక్ష కార్యదర్శులు ఈనెలలో 22 న శ్రీకాకుళం, 23 న విశాఖపట్టణం, 24 న తూర్పుగోదావరి, 25 న పశ్చిమ గోదావరి, 26 న కృష్ణా, 27 న గుంటూరు, 30 న నెల్లూరులలో పర్యటించి తాలూకా కార్యవర్గాల జిల్లా కార్యవర్గంలో ఈ ఉద్యమాన్ని గూర్చి చర్చించగలమని అమరు తెలిపారు.

గ్రామోద్యోగులకు ఉన్న బాధ్యతలనుగాక అదనంగా అప్పగించిన పనులకు అదనంగా డబ్బు చెల్లించాలనీ, బందెలదొడ్లు నిర్వహణను తిరిగి గ్రామోద్యోగులకు అప్పగించాలనీ, కనుపుత్యాన్ని జీవనవ్యయసూచి ప్రమాణంగా నిర్ణయించి హెచ్చించాలనీ, తాత్కాలిక భృతిని వేతనంతో విలీనం గావించాలనీ, స్థానిక అధికారులు గ్రామోద్యోగులపై దౌర్జన్యంగా అధికారాలు చెలాయించటాన్ని ఆపాలనీ, ప్రభుత్వం యిచ్చిన హామీలను వెంటనే అమలుపరచాలనికూడా వారు కోరుతున్నారు.

గ్రామోద్యోగుల ఉద్యోగ ప్రతిపత్తి, విధులు బాధ్యతలు మొదలైనవాటిని ప్రభుత్వం ఇప్పటికీ స్పష్టంగా నిర్వచించకపోవటంవల్లనే వీరు ఆందోళనను వ్యక్తపరుస్తున్నారు.

ఆకలిచావుల్లో హత్యల్లో దేశపురోగతి

న్యూఢిల్లీ, మార్చి 16

1966 లో దేశం మొత్తంమీద 219 ఆకలిచావులు సంభవించినట్లు నిన్న యిక్కడ విడుదల చెయ్యబడిన హోం మంత్రిత్వశాఖ నివేదిక తెలియజేస్తోంది.

ఆకలిచావుల్లో అగ్రస్థానం (65) మద్రాసుది. అనావృష్టి దారిన రాష్ట్రాలైనప్పటికీ బీహారులో ఏడు, ఉత్తర ప్రదేశ్‌లో 31 ఆకలిచావులు మాత్రమే సంభవించాయి.

కేరళలో 51 మంది. ఆంధ్రలో 20 మంది. గుజరాత్‌లో 20 మంది ఆకలితో చనిపోయారు. హర్యానా, జమ్మూ కాశ్మీర్, ఒరిస్సా, నాగాలాండులలో ఒక్క ఆకలిచావు సంభవించలేదని ఆ నివేదిక తెలియజేసింది.

కేంద్ర పాలిత ప్రాంతాలు పుదుచ్చేరిలో మాత్రమే రెండు ఆకలిచావులు సంభవించాయి.

హత్యలు, ఆత్మహత్యలు

అదే సంవత్సరంలో దేశం మొత్తమీద 36,104 హత్యలు, ఆత్మహత్యలు జరిగాయని హోంమంత్రిత్వశాఖకు సమాచారం అందింది.

ఆత్మహత్యకు పాల్పడినవారిలోను, బలిగావింపబడినవారిలోను స్త్రీలకన్న పురుషులే అధికంగా ఉన్నారు. వారినిష్పత్తి 59:41 వుంది.

హత్యల్లో 150 రాజకీయ కారణాలవల్ల, 38 మత బలుల రూపంలోను జరిగినట్లు యీ నివేదికలో బయట పడింది.

రాజకీయ హత్యల్లో ప్రథమస్థానం ఉత్తర ప్రదేశ్‌కు (54), బీహారుకు (50) ద్వితీయ స్థానం. ఆంధ్రప్రదేశ్‌కు (46) తృతీయ స్థానం లభించాయి

గుజరాత్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో ఒక్కొక్కదానిలో 13 మంది మతబలులకు గురయ్యారు.

ప్రగతి సచిత్ర వారపత్రిక

ఏజెంట్లకు ముఖ్యగమనిక

మొదటి సంచిక అయిపోయినవి

రెండవ సంచిక నుండి మీరు ఎన్ని కాపీలు కావాలో 18—3—69 లోపల బుక్ చేసుకోవలసిందిగా కోరుచున్నాము.

మేనేజరు — ప్రగతి

విశాలాంధ్ర

1969 మార్చి 17 సోమవారం

హౌస్ సర్జన్ - కళాశాల అధ్యాపకుల పోరాటం

పక్షం రోజులుగా రాష్ట్రంలో హౌస్ సర్జన్లు సమ్మె చేస్తున్నారు. విశాఖపట్నం, హైదరాబాదులలో నిరాహారదీక్ష చేస్తున్నారు. వీరి న్యాయమైన కోర్కెలను బలపర్చుతూ వైద్యకళాశాల విద్యార్థులు గూడా సమ్మెలు, ప్రదర్శనలు చేశారు. సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, హాస్పిటల్ పనివారల సంఘం, వీరి కోర్కెల పట్ల సంఘీభావాన్ని వ్యక్తం చేశారు.

వీరి కోర్కెలు సమంజసమైనవి కావని ఏ ఒక్కరూ చెప్పజాలరు. నెలసరిస్టయిఫండ్ రు. 150 నుండి రు. 250 కు పెంచాలనీ, సీనియర్ హౌస్ సర్జన్లకు ట్యూషన్ ఫీజు రద్దుచేయాలనీ, మెడికల్ సర్టిఫికెట్ల కొరకై తీసుకునే ఫీజు రద్దుచేయాలనీ వీరు కోరిన కోర్కెలు.

ఉత్తర ప్రదేశ్, పంజాబ్, హర్యానా, గుజరాత్ రాష్ట్రాల్లో స్టయిఫండ్ రు. 250 ఇస్తూనే వున్నారు. హెచ్చు స్టయిఫండ్ యిచ్చే రాష్ట్రాల విషయం దాటవేసి తక్కువ యిస్తున్న మైసూరును చూపి తప్పించుకోవాలని చూడటం ఈ రోజులలో వివేకం గల ఏ ప్రభుత్వమూ చేయదగని పని. మన రాష్ట్రంలో స్టయిఫండ్ తక్కువ యివ్వటమేగాక, సీనియర్ హౌస్ సర్జన్లు ఉపకార వేతనం పొందటానికి బదులు ఫీజు క్రింద ఏడాదికి రు. 240 చెల్లించవలసి రావటం చాలా విడ్డూరంగా వుంది.

సమంజసమైన కోర్కెలకోసం రాష్ట్రంలో హౌస్ సర్జన్లు సమ్మెలూ, నిరాహారదీక్షలూ చేయవలసి వచ్చిందన్నా, ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ప్రభుత్వం లాఠీచార్జీ జరిపిందన్నా ఇవన్నీ ప్రభుత్వ చరమ దశకు చిహ్నాలు మాత్రమే.

అంతేగాదు. కేంద్ర కరువుభత్యాన్ని అమలు జరపటానికి ప్రభుత్వం నిరాకరించిన కారణంగా వివిధ కళాశాలలకు సంబంధించిన అధ్యాపకులు రాష్ట్ర శాసనసభ ముందు 14 వ తేదీ నుండి వంతులవారీ నిరాహారదీక్ష ప్రారంభించారు. ఫిబ్రవరి 8 వ తేదీన 4500 మంది అధ్యాపకులు తమ కోర్కెలను వ్యక్తపరుస్తూ ముఖ్యమంత్రికి ఉత్తరాలు వ్రాశారు.

శాసనసభలో ఈ విషయమై ప్రభుత్వమిచ్చిన మొండి సమాధానానికి నిరసనగా ఈ నిరాహారదీక్ష ప్రారంభించ వలసి వచ్చింది.

సాధారణంగా ఇలాంటి తీవ్ర చర్యలకు దిగటంలో ఒకటికి రెండు సార్లు ఆలోచించే మేధావివర్గం సైతం, మన రాష్ట్రంలో తెగించి పోరాడవలసిన పరిస్థితి కల్పిస్తున్న ప్రభుత్వం తన అసమర్థతను అర్థంచేసుకోవలసివుంటుంది. తమ దివాళాకోరు విధానాల దుష్ఫలితాలను గమనించవలసి వుంటుంది.

ప్రజలకు విద్యావైద్యసౌకర్యాలను ఆనాటికానాడు మరింత అధికంగా కలిగించవలసిన ప్రభుత్వం హౌస్‌సర్జన్లూ, కళాశాల అధ్యాపకులూ సమ్మెలకు ఉపక్రమించక తప్పని పరిస్థితులకు నెట్టడం ఈషణ్మాత్రం క్షమించరాని నేరమనే చెప్పాలి.

ఆసుపత్రుల్లో రోగులు చాలా యిబ్బంది పాలవుతున్నట్లూ, ప్రాణాలకే మోసం వస్తున్నట్లూ వార్తలు అందుతున్నాయి. కళాశాలల విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్నాయి, ఈ సమయంలో ఈ సమ్మెలు కొనసాగటం ఎంతదుష్ఫలితాలకు దారితీస్తుందో ప్రభుత్వం గమనించవలసిందిగా హెచ్చరిస్తున్నాం.

రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా తన మొండి వైఖరిని విడనాడి న్యాయమైన వీరి కోర్కెల నంగీకరించి, సమ్మె విరమించటానికి అనువైన పరిస్థితులు కల్పించి, ప్రజల విద్యా వైద్య సౌకర్యాలకు కలిగిన తీవ్ర ఇబ్బందులను తొలగించటం వివేకమనిపించుకుంటుంది. లేకుంటే దీనివల్ల కలిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వుంటుంది.

డెల్టా గన్నవరం కేసు

సెషన్సుకు నివేదన

అంబాజీపేట, మార్చి 16

తూర్పుగోదావరిజిల్లా డెల్టా గన్నవరంలో 1968 సెప్టెంబరు 2 వ తేదీన జరిగాయని చెప్పబడుతున్న హత్యలకు సంబంధించిన కేసును విచారించిన కొత్తపేట జూడిషియల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రేట్ శ్రీ జి. ఎల్. ఎన్. సోమయాజులు ముద్దాయిలు బొలిసెట్టి సూర్యనారాయణమూర్తి, పెద్దిరెడ్డి రాధాకృష్ణ, నలాది జగన్నాథం ఉరఫ్ జగం, యాతం వెంకటరావులపై సుమారు పాతికేళ్ళవయస్సు గల స్త్రీని మానభంగం చేసేందుకు ఉమ్మడిగా ప్రయత్నం చేశారనీ, ఆమెనూ, ఆమె మూడేళ్ళ పసిబిడ్డనూ హత్యచేసి, పృథు దేహాలను రూపుమాపి శకలంకండి తప్పించుకోవాలని ప్రయత్నించారనీ భారత శిక్షాస్మృతికి చెందిన 302, 376, 201 సెక్షన్ల క్రింద నేరారోపణ చేశారు.

కేసును ఆయన 17 మార్చికి వాయిదా వేశారు. ఆ రోజున కేసు తూర్పు గోదావరి జిల్లాకు చెందిన రాజమండ్రి సెషన్సుకోర్టులో విచారింపబడుతుంది.

ఈ కేసులో ముద్దాయిలను పోలీసులు 1968 అక్టోబరు 11వ తేదీన అరెస్టు చేశారు. 1968 అక్టోబరు 29వ తేదీన ప్రిమినరీ ఛార్జిషీటు నమోదు చెయ్యబడింది. 1969 ఫిబ్రవరి 6 వ తేదీన ఫైనల్ ఛార్జిషీటు దాఖలు చెయ్యబడింది. కొత్తపేట జూడిషియల్ ఫస్టక్లాస్ మేజిస్ట్రేటు కోర్టులో 1969 మార్చి 1 న ఏ. ఆర్. సి. దాఖలు చెయ్యబడింది.

ప్రాసిక్యూషన్ తరఫున ఒక పత్రికా విలేకరితో సహా నలుగురు సాక్షులు విచారింపబడ్డారు.

అసిస్టెంటు పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ ఎమ్. అనదుల్లా ప్రాసిక్యూషన్ తరఫున, శ్రీ ఎ. భాష్యకార్లు నాయుడు ముద్దాయిల తరఫున వాదించారు.

ఉగండా ప్రతినిధివర్గం భారత్ రాక

న్యూఢిల్లీ, మార్చి 15

పార్లమెంటు సభ్యులు, ఉన్నతాధికారులు కలిగిన ఉగండా ప్రతినిధివర్గ మొకటి నేడు శ్రీమతి ఇందిరాగాంధీని లాంఛనంగా కలుసుకున్నారు. భారత్ వైమానికశాఖ ఆహ్వానం మేరకు వారు యిక్కడికి వచ్చారు.

సవరణ

నిన్న విశాలాంధ్ర 4 వ పేజీ 6 వ కాలం శ్రీమతి స్వైతానా ప్రసంగంలో అడుగునుండి మూడవపేరా 12 వ లైనులో గుడ్‌సెన్స్ ఆఫ్ హ్యూమర్ అని ఉండాలి. అచ్చు తప్పును చింతిస్తున్నాం.

—సంపాదకుడు

లుముంబా విశ్వవిద్యాలయం 1969-70 సంవత్సర దరఖాస్తులు

విజయవాడ, మార్చి 15

మాస్కోలోని లుముంబా విశ్వవిద్యాలయంలో చేరగోరేవారి విషయంలో రాష్ట్ర ఇన్కమ్ ప్రధాన కార్యదర్శి శ్రీ కొల్లి రామకోటేశ్వరరావు ఈ క్రింది వివరాలను ప్రకటిస్తున్నారు:

1969-70 సంవత్సరం లుముంబా యూనివర్శిటీలో చేరగోరేవారినుండి దరఖాస్తులు కోరబడుతున్నాయి. మెకానికల్ ఇంజనీరింగ్, పవర్ మెషీన్ బిల్డింగ్, సివిల్ ఇంజనీరింగ్, జియోలజీ, మైనింగ్, మెడిసిన్, అగ్రొనమీ ఎకనామిక్, ప్లానింగు ఇంటర్నేషనల్ లా మొదలైన విభాగాలలో చేరవచ్చును.

ఉచితవసతి, విద్యా, వైద్య సదుపాయాలుంటాయి. ప్రతినెలా స్టయిఫండ్ ఇవ్వబడును. ఢిల్లీ మాస్కోల మధ్య ఉచిత ప్రయాణ సౌకర్యాలుంటాయి.

వైద్యశాస్త్రం అభ్యసించ గోరేవారు 6 సంవత్సరాలు, ఇతర విభాగాలలో చేరేవారు 5 సంవత్సరాలు చదవవలసి వుంటుంది. 1.9.69 నాటికి అభ్యర్థుల వయస్సు 17-23 సంవత్సరాలలోపు కలిగి అవివాహితులై వుండాలి.

హయ్యర్ సెకండరీ, పి. యు. సి. లేదా ఇంటర్‌మీడియట్ స్థాయిలో ప్రథమ తరగతిలో ఉత్తీర్ణులై వుండవలెను.

గ్రాడ్యుఏట్సు, పోస్టు గ్రాడ్యుఏట్సుగాని, లేక పోస్టు గ్రాడ్యుఏట్ కోర్సు, ప్రొఫెషనల్ డిగ్రీ కోర్సు చదువుతున్నవారు అర్హులుకారు.

అర్హులైన అభ్యర్థులు 1969 మే నెల మొదటి వారంలో న్యూఢిల్లీలోజరిగే సెలక్షన్ బోర్డు ఇంటర్వ్యూలో తమ స్వంతఖర్చుపై పాల్గొనవలసివుంటుంది. ఇన్కమ్ కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వబడును.

దరఖాస్తులు చేరవలసిన ఆఖరుతేదీ 1969 ఏప్రిల్ 18.

నిర్ణీత ధరఖాస్తులను రు. 5 లు పోస్టల్ లేక మనీఆర్డర్‌ను ఇండో-సోవియట్ కల్చరల్ సొసైటి (సేవనల్ కౌన్సిల్) 6, జమునా భవన్, అసఫ్ అలీ రోడ్, న్యూఢిల్లీ-1 కి పంపి పొందవచ్చును.

కేరళలో 10 వేల మంది ఉపాధ్యాయుల ఆందోళన

తిరువనంతపురం, మార్చి 16

కేరళ రాష్ట్రంలోని మొత్తం ప్రభుత్వ ప్రాథమికోపాధ్యాయులు నిన్న రాజధానిలో సచివాలయంవద్ద బైఠాయింపు సమ్మె చేశారు. సచివాలయానికివున్న నాలుగు ద్వారాలదగ్గిట్టూ రెండు గంటలపాటు గుమిగూడారు. పోలీసులు వెంటనే ఆ ప్రదేశానికి వచ్చి లాఠీచార్జీ జరిపి ఉపాధ్యాయులను చెదరగొట్టారు. 50 మంది ఉపాధ్యాయులను ద్వారాలవద్ద నుంచి లాగివేశారు. అనేక వందల మందిని లాఠీలతో తరిమివేశారు.

పోలీసుల లాఠీచార్జీ మూలంగా కొంత మంది ఉపాధ్యాయులు గాయపడినట్టు తెలుస్తోంది. సచివాలయం మిగతా ద్వారాలవద్ద నిన్న సాయంత్రం 5 గంటల వరకూ బైఠాయించుకునే వుంది.

రాజకీయాలలో స్వేచ్ఛగా పాల్గొన నివ్వాలంటూ కేరళ ప్రభుత్వ ప్రాథమికోపాధ్యాయులు డిమాండ్ చేస్తున్నారు. సమ్మెకు ఉపాధ్యాయ సంఘం పిలుపు ఇచ్చింది.

కేంద్ర ప్రభుత్వ రేట్ల ప్రకారం డి. ఎ. ఇవ్వాలని అధికారభాషగా మలయాళాన్ని త్వరలో ఏర్పాటుచేయాలని ఉద్యోగపరిస్థితులను మెరుగుపర్చాలంటూ ఉపాధ్యాయులు డిమాండ్ చేస్తున్నారు.

10 వేల మంది ఉపాధ్యాయులు నిన్న పెద్దఎత్తున ప్రదర్శనలు జరిపారు. ఈ 10 వేల మంది ఉపాధ్యాయులు రాష్ట్రంలోని ఉత్తర ప్రాంతంనుంచి దక్షిణ ప్రాంతం వరకు పాదయాత్ర జరిపారు.

సచివాలయ ద్వారాలను పోలీసులు కాపలా కాస్తున్నారు. ఉపాధ్యాయులు సచివాలయం ద్వారాల చుట్టూ గుమిగూడడం వల్ల రెండు గంటలపాటు రాకపోకలు నిలిచిపోయాయి.

ఈ సమ్మెలో మహిళా ఉపాధ్యాయులు కూడా పాల్గొన్నారు.

నేటి దుస్థితికి పాలకులదే బాధ్యత

బందరు సభలో కమ్యూనిస్టు, మార్క్సిస్టు పార్టీల నాయకుల స్పష్టీకరణ

బందరు, మార్చి 14

"కాంగ్రెస్ ప్రభుత్వ దివాళా కోరువిధానాల ఫలితమే- ఆంధ్ర తెలంగాణా అనే ప్రాంతీయ విద్వేషం ఉప్పతిల్లింది. దేశం లోనిరుద్యోగంపెరిగింది. ధనవంతులు మరింతధనవంతులుకావడంపేదవారుమరింత దెబ్బతినడంజరుగుతూవుంది. కాన వామపక్ష ప్రజాతంత్ర పార్టీలు అన్నీ ఐక్యమై కాంగ్రెసు ప్రభుత్వాన్ని గద్దె దింపాల్సి వుంది" అంటూ ఇచ్చట జరిగిన బహిరంగసభలో ఉభయ కమ్యూనిస్టుపార్టీల నాయకులు ఉద్ఘాటించారు.

జిల్లా కమ్యూనిస్టు, కమ్యూనిస్టు (మార్క్సిస్టు) పార్టీల ఆధ్వర్యాన ఇచ్చట మార్చి 9వ తారీఖున బహిరంగసభ జరిగింది.

సభకు బందరు పట్టణ కమ్యూనిస్టు నాయకులు శ్రీ శ్రీహరిరావు అధ్యక్షత వహించారు.

ఈ సభలో జిల్లాకమ్యూనిస్టు(మార్క్సిస్టు) కమిటీ కార్యదర్శి శ్రీ మానికొండ సుబ్బారావు ప్రసంగిస్తూ కాంగ్రెసు ప్రభుత్వం ఏ ప్రజా సమస్యనూ పరిష్కరించలేదు. ఈ ప్రభుత్వాన్ని గద్దెనుండి దింపితేగాని ప్రజల సమస్యలు పరిష్కరం కావు. అందుకు వామపక్ష, ప్రజాతంత్ర పార్టీలన్నీ ఐక్యంగా నిలబడి ముందుకు రావాల్సివుంది. ఈ కృషిలో భాగంగానే ఈ బహిరంగసభ ఏర్పాటు చేయబడిందని ఆయన అన్నారు.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ దాసరి నాగభూషణరావు ప్రసంగిస్తూ యిలా అన్నారు:

"కాంగ్రెసు నాయకులు, మంత్రులు పనివున్నాలేకపోయినా పర్యటనలుచేస్తూ ప్రజాధనందుర్వినియోగంచేస్తూంటారు. కానిఆంధ్ర తెలంగాణా సమస్య విషయరూపం దాల్చేసరికి ఈ మంత్రులు పర్యటనలు మానుకున్నారు. ఎక్కడా కన్పించరు. 20 సంవత్సరాలనుంచి కాంగ్రెస్ అధికారంలోవుంది. 12 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పటినుండి కాంగ్రెసు పాలిస్తున్నది. కాని ఈ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాల మూలంగా కమ్యూనిస్టుకాలు, ప్రాంతీయ విద్వేషాలను సృష్టించలేకపోయింది. ఈ ప్రభుత్వాన్ని గద్దెనుండి దింపనిదే ఏ ఒక్క సమస్యా పరిష్కారంకాదు" అన్నారు.

జిల్లా కమ్యూనిస్టుసమితి సహాయ కార్యదర్శి శ్రీ చంద్ర రామలింగయ్య, కమ్యూనిస్టు (మార్క్సిస్టు) నాయకుడు శ్రీ గుంటాబత్తుల ఆంజనేయులుకూడా సభలో ప్రసంగించారు.

పుదుచ్చేరి ఐక్య సంఘటన బలం పెరుగుదల

పుదుచ్చేరి, మార్చి 15

పుదుచ్చేరిలోని మహే నియోజక వర్గం నుండి మొన్న జరిగిన ఎన్నికలలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలుపొందిన శ్రీ ఐ. కుమారన్ శ్రీ మారికర్‌ను కలుసుకుని డి. ఎం. కె., కమ్యూనిస్టు సంఘటన మంత్రివర్గానికి తన పూర్తి సహకారాన్ని అందజేయగలనని తెలిపారు. ఆ మేరకు ఒక లేఖను కూడా శ్రీ మారికర్‌కు పంపారు.

దీనివల్ల యిప్పుడు 30 మంది వున్న పుదుచ్చేరి శాసనసభలో సంఘటన మంత్రివర్గానికి 19 మంది సభ్యుల మద్దతు వుంటుంది. అందులో డి. యం. కె 15, కమ్యూనిస్టు 3, ఇండిపెండెంటు ఒకరు వుంటారు.

మైసూర్ అసెంబ్లీలో ప్రతిపక్షాల ధర్నా కొనసాగింపు

బెంగుళూర్, మార్చి 16

మైసూర్ శాసనసభలో ప్రతిపక్షాలు చేస్తున్న ధర్నా నేడు మూడవరోజు కూడా కొనసాగింది.

ప్రతిపక్షాలు చేస్తున్న ధర్నా చట్టబద్ధమైనదని స్పీకర్ నిన్న ప్రకటించినా ప్రతిపక్షాలు ధర్నాను విరమించలేదు.

తిరిగి రేపు సమావేశమయే అసెంబ్లీలో ధర్నా విషయాన్ని స్పీకర్ శ్రీ ఎస్. డి. కొత్‌వాల్ ప్రస్తావనకు తెస్తారు.

భూమిశిస్తు వసూళ్ళ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తన హామీలను నిలబెట్టుకోలేకపోయిందని ఆరోపిస్తూ ప్రతిపక్ష సభ్యులు గత శుక్రవారంనుంచి ధర్నా చేస్తున్నారు.

1965 కు పూర్వం అమలులోవున్న భూమిశిస్తు వసూళ్ళరేట్లను ప్రభుత్వం అమలులోకి తెట్టాలని ప్రతిపక్షసభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

అజ్ఞాత నాగా నాయకుడు మావో అంగామి అరెస్టు

న్యూఢిల్లీ, మార్చి 16

అజ్ఞాత నాగా నాయకుడు మావో అంగామిని కోహిమా ప్రాంతంలో భారత భద్రతా దళాలు, నేటి ఉదయం అరెస్టు చేశాయి.

చైనాలో గెరిల్లాయుద్ధ శిక్షణపొంది చైనా ఆయుధాలను పొందిన ఒక అజ్ఞాత నాగాల ముఠా ఒకటి మార్చి 6 వ తేదీ రాత్రి నాగాభూమిలో ప్రవేశించినట్లు రక్షణశాఖ అధికారులు నేటి ఉదయం తెలియజేశారు. జనరల్ అంగామి నాయకత్వానగల ఈ ముఠాలో 200 మంది వున్నారు. వీరు భారత, బర్మా సరిహద్దును దాటుచుండగా భారత, భద్రతా దళాలవారు కనుగొన్నారు. వారి కార్యకలాపాలను భారత భద్రతా దళాలు జాగ్రత్తగా కనిపెట్టి వున్నవి. గత రాత్రి వారు ఒక క్యాంపునుండి మరియొక క్యాంపుకు పోతుండగా భారత భద్రతా దళాలు వారి నెదుర్కొని జనరల్ అంగామీనీ అతని సహచరులను బంధించారు. వారి దగ్గరున్న చైనాలో తయారైన ఆయుధ సామగ్రిని స్వాధీనపరచుకున్నారు.

గత మంగళవారం అస్సాం రైఫిల్ దళానికి చెందిన గస్తీ దళంపై ఆకస్మికముగా దాడి జరిపింది యీ ముఠాయే అయివుంటుందని తెలిపారు. ఆ దాడిలో గస్తీ దళానికి చెందిన ఒక జవాను మరణించాడు. ముగ్గురు జవానులకు గాయాలు తగిలాయి. ఇంకా ఆరుగురు జవానులు కనబడుటలేదని తెలియజేశారు.

అజ్ఞాత నాగాలకు చైనాలో గెరిల్లా యుద్ధంలో శిక్షణ యివ్వాలని మొదట తలపెట్టింది మావో అంగామియేనని తెలియుచున్నది. గత రెండు సంవత్సరముల నుండి అలాగే చేయుచున్నట్లు తెలుస్తూన్నది.

మూడు సంవత్సరాల క్రితం అజ్ఞాత నాగాలకు అంగామీ నాయకుడయ్యాడు. ఆయన వయస్సు 50 సంవత్సరాలు. 1967 డిసెంబరులో చాలామంది నాగా యువకులను దొంగదాటుగా చైనాకు తీసుకు వెళ్ళి అక్కడ చైనా నిపుణులచే గెరిల్లా యుద్ధంలో శిక్షణ యిప్పించాడు.

కోహిమా దగ్గరనున్న కోనమా అనే గ్రామంలో అంగామీ జన్మించాడు. అస్సాం కళాశాలలో ఇంటర్ చదివాడు. ఇంతవరకు వివాహము కాలేదు.

1950 లో నాగా భూమిలో అజ్ఞాత నాగాల దౌర్జన్యాలు అధికమయ్యాయి. 1957 లో తూర్పు పాకిస్తాన్‌నుండి తిరిగి వచ్చుచుండగా అంగామీని అరెస్టుచేసి, 1958 లో విడుదల చేశారు. అప్పటినుండి అజ్ఞాత నాగాలలో పెద్ద పెద్ద వుద్యోగాలు నిర్వర్తించాడు. 1962 లో తూర్పు పాకిస్తాన్ ద్వారా లండన్ వెళ్ళి అజ్ఞాత నాగా నాయకుడైన ఫిజోతో మంతనాలు జరిపి తిరిగివచ్చి అజ్ఞాత నాగాలలో చేరిపోయాడు.

ప్రత్యేక తెలంగాణా తీర్మానం

మేధావుల సమితి ఆమోదం

హైదరాబాదు, మార్చి 16

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు కావాలని మేధావుల సంఘాయితి సమితి ఏకగ్రీవంగా ఆమోదించినట్లు నేడు తెలియవచ్చింది.

అఖిలపక్ష సమావేశం బహిష్కరణ

స్వతంత్రపార్టీ నిర్ణయం

హైదరాబాదు, మార్చి 16

తెలంగాణా సమస్యపై ముఖ్యమంత్రి ఏర్పాటు చేస్తున్న అఖిలపక్ష పార్టీల సమావేశాన్ని తమ పార్టీ బహిష్కరిస్తుందని స్వతంత్రపార్టీ నాయకులు శ్రీ గొతులచన్న నేడు యిక్కడ పత్రికల వారికి చెప్పారు.

తెలంగాణ రక్షణల అమలుకు ముఖ్యమంత్రి యిస్తున్న హామీలు ప్రజలకు విశ్వాసాన్ని కల్గించలేవనీ అందువల్ల రాజీనామా చేసి తెలంగాణా వ్యక్తికి ముఖ్యమంత్రి పదవి యిచ్చినచో ప్రజల్లో మానసికంగా మార్పు రావచ్చునని ఆయన అన్నారు.

ప్రత్యేక తెలంగాణా ఉద్యమం వల్ల ఉద్భవించే పరిస్థితిని ఎదుర్కొనేందుకు తీసుకున్న చర్యలు ఏమీటో తెలుపకుండా ముఖ్యమంత్రి నిన్నటి శాసనసభ సమావేశంలో దాటవేశారని ఆయన అన్నారు.

రాష్ట్ర సమైక్యతకు, తెలంగాణా రక్షణలఅమలుకు అన్నిపార్టీలు మద్దతు యిచ్చినా పరిస్థితిని అదుపులోకి తీసుకరాలేక పోయారనీ అందువల్ల ముఖ్యమంత్రిగా ఆయన విఫలమైనారని శ్రీ లచ్చన్న అన్నారు.

దెమోక్రటిక్ ఫ్రంటు సమావేశం ముగిసిన అనంతరం ఆయన పత్రికల వారికి ఈ విషయాన్ని చెప్పారు.

సోవియట్ దౌత్య కార్యాలయంముందు నక్సలైట్ల ప్రదర్శన

కలకత్తా, మార్చి 16

2 వేలమంది నక్సలైట్లు సోవియట్ దౌత్యకార్యాలయం ఎదుట నిన్న మధ్యాహ్నం ప్రదర్శన చేశారు. చైనా సరిహద్దుపై రష్యా దాడి అని కేకలు వేసుకుంటూ దానికి వ్యతిరేకంగా ఈ ప్రదర్శన జరిగింది. సోవియట్ ప్రధానిఅలెక్సీ కొసిగిన్, అమెరికా అధ్యక్షుడు నిక్సన్ బొమ్మలను దహనం చేశారు.

వైర్‌లెస్ ఇన్‌స్పెక్టర్స్ సంఘ మహాసభలు

విజయవాడ, మార్చి 16

అల్ ఇండియా వైర్‌లెస్ లైసెన్సుడ్ ఇన్‌స్పెక్టర్స్ అసోసియేషన్ ప్రథమ వార్షిక సభ నేడిక్కడ దుర్గాభవన్‌లో ప్రారంభమైంది.

ప్రతినిధులు సంఘ నిబంధనావళిని చర్చించి రూపొందిస్తున్నారు.

నేడిరోజు ప్రతినిధుల సభకు శ్రీ వి. ఎస్. ఆర్. చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు.

బందరువద్ద 24 అడుగుల సొరచేప

మచిలీపట్టణం, మార్చి 15

స్థానిక జెట్టీలు సుమారు 24 అడుగుల పొడవు, అరడుగుల ముక్కుగల సొరచేపను, నిన్న యిక్కడికి సమీపంగా సముద్రంలో వేటకువెళ్ళి పట్టుకున్నారు.

అంతే కాకుండా వారు ఒక పెద్ద రంగు చేపను పట్టుకుని, ఆంధ్ర జాతీయ కళాశాల సైన్సు లేబరేటరీకి బహూకరించారు. వారు అధునిక వేటనావపై వెళ్ళి, యీ చేపలను పట్టుకున్నారు.

ఉత్తర ప్రదేశ్ శాసనసభ స్పీకర్‌గా శ్రీ ఖేర్ ఎన్నిక

లక్నో, మార్చి 16

ఉత్తరప్రదేశ్ శాసనసభ స్పీకర్ పదవికి శ్రీ ఎ. జి. ఖేర్ మినహా మరెవ్వరూ నేడు ఆఖరిరోజు నామినేషన్ దాఖలు చెయ్యనందున, ఆయనే స్పీకర్‌గా ఎన్నికవుతారు.

తెలంగాణా అభివృద్ధి

(1వ పేజీ తరువాయి)

రావు కోరారు.

ప్రారంభంలో ప్రాజెక్టు రిపోర్టులు ఉద్దేశించిన నీటిని మొత్తాన్ని తెలంగాణాప్రాంతంలో అయకట్టుఅభివృద్ధికి ఉపయోగించాలని, కోరుతూ యిందుకుగాను శ్రీ వై. బి. కృష్ణారావు మూడు పద్ధతులను సూచించారు.

1. ఎడమకాల్వనుండి పై భాగానికి లిఫ్ట్ ఇరిగేషన్‌ద్వారా ఎంత ఎక్కువ ప్రాంతానికి నీరు యివ్వడానికి వీలైతే అంత ప్రాంతానికి నీరు యివ్వాలి.

2. లోకలైజేషన్ చేయబడ్డ ప్రాంతంలో ఎత్తుగా వుండి అయకట్టు నీరు రాక మిగిలిపోయిన ప్రాంతాలకు, మెరకకాల్వలు త్రవ్వడం వల్లకాని, లిఫ్ట్‌ద్వారాగాని ఇరిగేషన్ సౌకర్యం కలిగించాలి.

3. ఇంకా మిగిలిన నీటిని తెలంగాణా ప్రాంతంలో మాగాణి పంటలు పండించడానికి రెండవపంట పండించడానికి సరవరా చేయాలి.

దాపులకు వినియోగిస్తున్న మోటర్ల హార్స్ పవర్ కనీస ఛార్జీలను తగ్గించాలని శ్రీ కృష్ణారావు కోరారు. ఎంత హార్స్‌పవర్ శక్తిగల మోటారును వినియోగిస్తే అంతకి కనీస ఛార్జీ వసూలు చేయాలని ఎంత విద్యుత్ వాడుకుంటున్నారో అంతకే ఛార్జీ వసూలు చేయాలని తెలిపారు.

రాష్ట్రంలో పలుచోట్ల మంచినీటి కొరత విషయమై పర్యటించగా ముఖ్యమంత్రి సమాధాన మివ్వలేదు.

మద్యపాన నిషేధం రద్దు విషయమై కూడా శాసన మండలిలో ముఖ్యమంత్రి ప్రస్తావించలేదు. కాబట్టి ఈ రెండు విషయాలపై ప్రభుత్వ విధానాన్ని ప్రకటిస్తే ఉపయోగకరమని శ్రీ కృష్ణారావు అన్నారు.

బొన్నూరులో ఒక వ్యక్తి ఒక యువతిని చంపి తరువాత విషంత్రాగి ఆత్మహత్యచేసుకున్నాడు.

* * *

శాసనసభ్యుడు శ్రీ పోతుల గున్నయ్య షష్టిపూర్తి 14 న హైదరాబాద్‌లో జరిగింది.

పేద రైతాంగానికి సహాయక చర్యలు

బెంగాల్ ప్రభుత్వంచే రు.2 కోట్లుమంజూరు

కలకత్తా, మార్చి 15

పశ్చిమ బెంగాల్ జిల్లాలలో భూములులేని పేదరైతాంగంలో సుమారు 2 కోట్ల వ్యయంతో వెంటనే పెద్దఎత్తున ప్రాయోగిక సహాయక కార్యక్రమాలు ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

పై విషయాన్ని సహాయశాఖ మంత్రి శ్రీ అబ్దుల్ రజాక్ ఖాన్ నేడిక్కడ పత్రికా గోష్ఠిలో చెప్పారు.

వ్యవసాయ అభివృద్ధికి సంబంధించి, ప్రాయోగిక సహాయ కార్యక్రమాల క్రింద యీ అభివృద్ధి పథకాలు అమలు జరుప బడ వలసిందిగా జిల్లా అధికారులకు ఆదేశాలు యిచ్చినట్లు ఆయన చెప్పారు.

తాయని ఖాన్ చెప్పారు.

ఈ పథకాల అమలుకు స్థానిక కాపన సభ్యులు, రాజకీయపార్టీలు, రైతు సంఘాల ప్రతినిధులతో ప్రజా కమిటీలను ఏర్పరచవలసిందిగా జిల్లా అధికారులకు ఆదేశాలు యిచ్చినట్లు ఆయన చెప్పారు.

మూసాకు పదవీచ్యుతి

(1 వ పేజీ తరువాయి)

ముస్లింలీగ్ అధ్యక్షులు.

సింధ్ రాష్ట్రానికి కొంతకాలం యూసఫ్ ముఖ్యమంత్రిగా కూడా వ్యవహరించారు.

తదుపరి ఆస్ట్రేలియాలో పాక్ హైకమిషనర్‌గా నియమితులైనారు.

పాకిస్తాన్ కేంద్ర మంత్రివర్గంలో కాశ్మీరు వ్యవహారాల మంత్రిగా పనిచేశారు.

భషానీపై దాడి

తూర్పు పాకిస్తాన్ జాతీయ అవామీపార్టీ నాయకుడు మౌలానా భషానీపై నిన్నటలుగురు యువకులు దాడిచేసి గాయపర్చారని పాకిస్తాన్ రేడియో పేర్కొంది.

ముల్తాన్ సమీపంలోని సహివాల్ ప్రాంతంలో భషానీ రైలులో ప్రయాణం చేస్తుండగా నలుగురు యువకులు ఆయన పెట్టెలోకి ప్రవేశించి దాడిచేసి రైల్వే పెట్టెలోనుంచి బయటకు లాగివేశారని తీవ్రంగా గాయపర్చారని పాకిస్తాన్ రేడియో వివరాలు ప్రకటించింది.

జమ్మాత్-ఇ-ఇస్లామీకి చెందిన కార్యకర్తలు తనపై దాడిచేశారని భషానీ ఆరోపించారు.

భషానీ ఆరోపణను జమ్మాత్ ప్రధాన కార్యదర్శి త్రోసిపుచ్చారని పాకిస్తాన్ రేడియో తెలియ జేసింది. భషానీ దాడిలో తమ పార్టీ కార్యకర్తల పాత్ర ఏమీలేదని ఆయన పేర్కొన్నారు.

భషానీపై జరిగిన దాడిని పీపుల్స్‌పార్టీ చైర్మన్ జెడ్. ఎ. భుట్టో ఖండిస్తూ ప్రతిపక్ష నాయకుల ప్రాణాలకు రక్షణ లేదని ఆరోపించారు.

ఇస్లాం విధానాలకు అనుగుణంగా దేశంలో ప్రజాస్వామ్యాన్ని, సోషలిజాన్ని స్థాపించాలని దేశానికి సంబంధించిన వ్యవహారాలలో విదేశీజోక్యాన్ని అనుమతింపకూడదనే మూడు అంశాల ఒప్పందంపై భషానీపార్టీ, భుట్టో పార్టీలు సంతకాలు చేశాయి.

ప్రజల కోర్కెలు తీరేవరకూ తమ పార్టీ, భుట్టోపార్టీ పోరాటం కొనసాగిస్తుందని ముల్తానలో జరిగిన ఒక బహిరంగసభలో భషానీ పేర్కొన్నారు.

దేశంలో ప్రభుత్వ పార్లమెంటరీ పద్ధతి పునఃప్రవర్తింపడానికై ప్రత్యక్ష ఎన్నికలు జరిపడానికి రాజ్యాంగంలో అవసరమైన సవరణలు చేయటానికి పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీ మూడు వారాలలో సమావేశం కానున్నదని పాకిస్తాన్ న్యాయశాఖ మంత్రి యస్. యం. జాఫర్ నిన్న లాహోర్‌లో తెలియచేశారు.

తూర్పు పాకిస్తాన్‌కు సైన్యం తరలింపు

తూర్పు పాకిస్తాన్‌లో ప్రజాఉద్యమాన్ని అణచడానికి సైన్యాన్ని పశ్చిమ పాకిస్తాన్ తరలించింది.

పాకిస్తాన్‌లో 167 మంది మృతి

కరాచీ, మార్చి 16

"గత 10రోజులలో పాకిస్తాన్ అంతటా జరిగిన అలజడులలో 167 మంది మృతి చెందారు" 10 వేల గృహాలు దగ్ధమైనవి. అని ఆస్ట్రేలియా రేడియో తెలిపింది.

తనిపోయినవారిలో ప్రభుత్వ అనుకూల రాజకీయ నాయకులుకూడా వున్నారు.

కరవు పరిస్థితులుమూలంగా ఆహార నిల్వల లూటీలు జరుగుతున్నాయని వార్తలు తెలుపుతున్నవని ఆ రేడియో ప్రస

రాష్ట్ర ప్రభుత్వ అకౌంట్లపై ఆడిట్ అభ్యంతరాలు

పెరుగుతున్నట్లు శాసనసభలో ప్రవేశపెట్టిన నివేదికలో వెల్లడి

హైదరాబాద్, మార్చి 15

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అకౌంట్లలో వున్న అవకతవకలు, తప్పులపై ఆడిట్ అభ్యంతరాలు ప్రతి సంవత్సరానికి పెరుగుతున్నాయి.

శాసనసభలో ప్రవేశపెట్టిన 1969 ఆడిట్ నివేదిక ప్రకారం 1967 సంవత్సరంలో ఆడిట్ అభ్యంతరాలు 80 వేలు వుండగా ప్రస్తుత నివేదికలో అవి ఒకలక్ష 37 వేలకు పెరిగాయి. ఈ అభ్యంతరాలు కాక నాగార్జునసాగర్ ప్రాజెక్టు అకౌంట్లకు సంబంధించి 8,771 అభ్యంతరాలు, శ్రీశైలం ప్రాజెక్టుకు సంబంధించి 1,157 అభ్యంతరాలు వున్నాయి.

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు అవసరమయిన విదేశాలనుండి తెప్పించుకున్న బుల్‌డోజర్లు సరిగా లేవు. కంట్రాక్టులు చేసుకున్న ఒక్కొక్క అధిక ప్రకారం బుల్‌డోజర్ల పరిధిగాలు నష్టాలు చేయలేదు.

ఈ యంత్రాలను సరఫరా చేసేముందు కంపెనీలు కనీసం పరీక్షచేయలేదు. ఈ యంత్రాలు సరఫరాచేసిన రెండునెలల్లో 23 యంత్రాల్లో 5 యంత్రాలు పనిచేయకుండా పోవటంతో మేజర్‌రిపైర్లు చేయవలసిన అవసరం వచ్చిందని ఆడిట్ నివేదికలో తెలియచేశారు.

మిగిలిన యితర యంత్రాలు పనిచేస్తున్నప్పటికీ, వాటిలో కూడ ప్రధానమైన లోపాలు వున్నట్లు తెలుసుకోవటం జరిగింది.

శ్రీనాగిరెడ్డి రాజీనామా

స్పీకరుకు అందజేత

హైదరాబాదు, మార్చి 15

ఉగ్రవాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ టి. నాగిరెడ్డి శాసనసభ సభ్యత్వానికి రాజీనామా పత్రాన్ని శాసనసభా స్పీకరుకు నిన్న సాయంకాలం పంపాడు. ప్రశ్నోత్తరాల సమయం తర్వాత యీ విషయాన్ని స్పీకరు నేడు చెప్పారు.

శ్రీ నాగిరెడ్డి రాజీనామా మార్చి 11వ తేదీ నుండి అమలులోకి వస్తుంది.

తన రాజీనామా పత్రంలో శ్రీ నాగిరెడ్డి, అమెరికా సామ్రాజ్యవాదం అన్ని రంగాలలో చొచ్చుకొనివుందని. అహారం మొదలు రక్షణ వరకు అమెరికామీద భారతదేశం ఆధారపడినట్లు వ్రాశారు.

దేశంలోని అన్ని జాతీయ వనరులపై కాకా, బిర్లాల గుత్తాధిపత్యం. విదేశీ గుత్తాధిపత్యం భాగం పంచుకొని అధికారాలను చెలాయిస్తున్నాయని ఆయన వ్రాశారు.

శ్రీ నాగిరెడ్డి రాజీనామా అందినట్లు స్పీకర్ శ్రీ సుబ్బారెడ్డి ప్రకటించారు.

శ్రీ వావిలాల: శ్రీ నాగిరెడ్డి రాజీనామా ప్రభుత్వానికొక సవాలు. బూర్జువా వర్గానికి. ధనిక రైతులకు వ్యతిరేకంగా మీ ప్రభుత్వం వుందని ఋజువు చేసికోగలరా?

శ్రీ పూల సుబ్బయ్య: ఆయన రాజీనామా రాజకీయంగా సరైంది కాదు. రాజకీయంగా ఎత్తుగడలరీత్యా తాము శ్రీనాగిరెడ్డికి విన్నమని అయితే ఒక కమ్యూనిస్టు శాసన సభ్యునిగా అతనిని అభినందిస్తున్నా నన్నారు.

కేంద్రరంగ పరిశ్రమల్లో స్థానికులకు ప్రాధాన్యత

శాసనసభలో ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్ మార్చి 15

రాష్ట్రంలో, కేంద్ర ప్రభుత్వం స్థాపించే పరిశ్రమలలో కొన్ని తరగతి ఉద్యోగాలను 80 శాతం వరకు స్థానికులకు యివ్వాలని రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రాన్ని కోరిందని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి తెలియచేశారు.

జాతీయ అభివృద్ధి కమిషన్ ముందు ఈ విషయం ప్రస్తావన వచ్చింది. 80 శాతం ఉద్యోగాలను స్థానికులకు రిజర్వు చేయాలని కమిషన్ సూచించింది. ఈ రోజు రాష్ట్ర శాసనసభ ప్రశ్నోత్తర సమయంలో ముఖ్యమంత్రి తెలియచేశారు. జాతీయ అభివృద్ధి సూచనను రాష్ట్ర ప్రభుత్వం కూడ బలపరచిందని ఆయన అన్నారు.

సాధ్యమయినంత వరకు కేంద్ర ప్రభుత్వ పరిశ్రమల మేనేజింగ్ డైరెక్టర్లు కూడ ఆ ప్రాంతంవారే వుండాలని కూడ రాష్ట్ర ప్రభుత్వం పత్రికి చేస్తున్నదని శ్రీ బ్రహ్మానంద రెడ్డి అన్నారు.

కేంద్రప్రభుత్వ పరిశ్రమలలో స్థానికులకు సరయిన ప్రాతినిధ్యం యివ్వటం లేదని సభ్యులు పేర్కొన్నారు. సభ్యులు పేర్కొన్నంత తీవ్రంగా సమస్యలేదని ముఖ్యమంత్రి అన్నారు.

భూమి గరిష్ట పరిమితి తగ్గింపు

మద్రాసు ప్రతిపాదనకు కమ్యూనిస్టుపార్టీ హర్షం

పుదుచ్చేరి, మార్చి 15

భూకమతాల గరిష్ట పరిమితిని తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయాన్ని తమిళనాడు కమ్యూనిస్టుపార్టీ శాఖ కార్యదర్శి శ్రీ కళ్యాణ సుందరం అభినందించారు.

మార్చి 20 న మధ్యప్రదేశ్ శాసన సభా సమావేశం

భోపాల్, మార్చి 15

మధ్యప్రదేశ్ శాసనసభను మార్చి 20 న తిరిగి సమావేశపరుస్తున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ రాజాశాసేన్ దండ్రసింగ్ నేటి సాయంత్రం యిక్కడ ప్రకటించారు.

బడ్జెట్ సమావేశాన్ని గవర్నర్ ప్రోరోగ్ చేసిన విషయం పాఠకు లెరిగినదే.

గవర్నర్. కె.సి. రెడ్డితో సంప్రదించిన మీదట ముఖ్యమంత్రి ఈ ప్రకటన చేశారు. ఈ రోజు సరేంద్రసింగ్ గవర్నర్‌ను రెండుసార్లు కలుసుకొని చర్చలు జరిపారు.

శ్రీ రాజా తోలూరాత్రి ఢిల్లీ బయలుదేరుతున్నారు. రెండు రోజుల్లో వచ్చి మంత్రివర్గంలో వుండే సభ్యుల పేర్లు ప్రకటించగలమని అన్నారు.

గవర్నర్ పత్రికాగోష్ఠి

గవర్నర్ శ్రీ కె.సి. రెడ్డి పత్రికలవారితో సంభాషిస్తూ, సాధ్యమైనంత త్వరలో శాసన సభను సమావేశపరచవలసిన అవసరాన్ని గురించి ముఖ్యమంత్రికి చెప్పానని అన్నారు.

మధ్యప్రదేశ్ పరిస్థితులపై ఢిల్లీలో ఆలోచనలు జరుగుతున్నాయని ఒక విలేకరి ప్రస్తావించగా జరిగిన దానికి తాను విచారపడనని గవర్నర్ అన్నారు.

సకాలంలో నేను సరియైన నిర్ణయం చేశాను అని అన్నారు.

1973-74 నాటికి ప్రైవేట్ వ్యాపార రంగంలో ఎరువుల పంపిణీ

హైదరాబాద్, మార్చి 15

తనపై శాసనసభలో శ్రీ రత్న సభాపతి చేసిన ఆరోపణలకు వ్యవసాయశాఖ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి సమాధానమిస్తూ. రాష్ట్రంలో 1973-74 నాటికి ఎరువుల పంపిణీ ప్రైవేట్ వ్యాపార రంగంలో పూర్తిగా జరుగుతుందని తెలిపారు.

సహకార సంఘాలద్వారా ఎరువుల పంపిణీలో కొన్ని యిబ్బందులు ఎదురయ్యాయని. అందుచేత ప్రైవేటు డీలర్లకుకూడా ఎరువుల కోటా యివ్వడం జరిగిందని ఈసంవత్సరం ఎరువులు కంట్రోలు ధరకే లభించాయని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

కడపజిల్లాకు 1968 ఏప్రియల్‌లో వచ్చిన ఎరువుల కోటాను రెండు మాసాల కాలంలో పంపిణీచేశారని అన్నారు. మద్రాసులో లైజాన్ అధికారిలేనప్పుడు మరొక అధికారి 3,500 టన్నుల ఎరువులు వివిధ జిల్లాలకు పంపిణీచేశారని తెలిపారు.

మంత్రి సమాధానం సంతృప్తి కలుగచేయనందువలన, అందుకు సంబంధించిన ఆరోపణల సమాచారాన్ని ముఖ్యమంత్రికి సమర్పించాలని శ్రీ రత్న సభాపతి అన్నారు.

బెంగాల్ శాసనసభలో కాంగ్రెస్ వాకౌట్

కలకత్తా, మార్చి 15

కలకత్తా విశ్వవిద్యాలయ ప్రాంతంలో జరిగిన విద్యార్థుల దాడినిగురించి శాసన సభలో వర్కకు స్పీకరు శ్రీ విజయబెనర్జీ అనుమతించనందుకు విరసనగా రాష్ట్ర శాసనసభ నుంచి కాంగ్రెస్ ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేశారు.

బడ్జెట్‌పద్దుపై చర్చించేటప్పుడు సభ్యులకు ఈ సంఘటనపై చర్చించటానికి తగినంత అవకాశం ఉంటుందని స్పీకర్ తెలియజేశారు.

కాంగ్రెస్ ప్రతిపక్ష నాయకులు శ్రీ సిద్ధార్థ శంకర్‌రే మాట్లాడుతూ, బడ్జెట్టు పద్దుపై జరిగే చర్చలో ఈ సంఘటనను చర్చించటానికి తగినంత సమయం ఉంటుందని శాసనమోపటం లేదన్నారు. అందుచేత ఈ సంఘటనపై ఇప్పుడే చర్చ జరగాలని శ్రీ రే పట్టుపట్టారు.

గుంటూరు మున్సిపల్ వర్కర్సు యూనియన్ మహాసభ ప్రారంభం

గుంటూరు, మార్చి 15

గుంటూరు మున్సిపల్ వర్కర్సు యూనియన్ 10 వ మహాసభ ఈ రోజు సాయంత్రం 3 గంటలకు బి. యల్. టి. డి. వర్కర్సు యూనియన్ కార్యాలయంలో అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో ప్రారంభమయింది.

మహాసభ ప్రారంభానికి ముందుగా యూనియన్ కార్యవర్గ సభ్యుడు శ్రీ లక్ష్మయ్య ప్రతినిధుల హర్షధ్వానాలమధ్య యూనియన్ పతాకాన్ని ఆవిష్కరించారు.

మహా సభకు యూనియన్ అధ్యక్షులు శ్రీ ఎ. చిన్నమని అధ్యక్షత వహించారు. మహా సభకు 600 మంది సభ్యులకు ప్రాతినిధ్యం వహించే 180 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

సభ ప్రారంభంలో గుంటూరుడివిజన్ ఆర్. టి. సి. కార్మిక సంఘ నాయకులు సుధాకర్. పట్టణ కార్మిక సంఘ నిర్మాతలలో ఒకరైన ఆడిపూడి అక్కుళ్ళు, మరకాలకు సంతాప సూచకంగా ఒక నిముషంపాటు మౌనాన్ని పాటించారు. సభను ఆంధ్రప్రదేశ్ మున్సిపల్, మరియు వంచాయితీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ లోకు నాగయ్య ప్రారంభించారు.

పాక్ రాజ్యాంగ సవరణకు ప్రతిపాదనలు

కరాచీ, మార్చి 15

పార్లమెంటరీ ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి. పరోక్ష ఓటింగ్ ప్రాతిపదికపై ఎన్నికలు జరిపించడానికిఖిలిగా రాజ్యాంగాన్ని సవరించడానికి తగు ప్రతిపాదనలకు పాకిస్తాన్ ప్రభుత్వం తుదిరూపం యిచ్చినట్లు తెలుస్తున్నది.

సవరణలను ఆమోదించడానికి మార్చి నెల చివరలోపల జాతీయ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నదని అధికారవర్గాలకు సన్నిహితంగా వుండే విశ్వసనీయ వర్గాలు తెలియజేస్తున్నాయి.

జపాన్ బృందంచే ఎరువుల కర్మాగార సందర్శన

బొంబాయి, మార్చి 15

శ్రీ తొషివాకా నాయకత్వాన భారత దేశంలో పర్యటిస్తున్న జపాన్ ప్రభుత్వ ఉన్నతాధికార బృందం నిన్న గుజరాత్ రాష్ట్ర ఎరువుల కర్మాగారాన్ని చూశారు.

కేంద్ర, రాష్ట్ర ఉద్యోగులతోపాటు వచ్చిన ఈ బృందానికి ఎరువుల కర్మాగార అధ్యక్షులు శ్రీ కె. హరివల్లభదాస్, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ శ్రీవాస్తవ స్వాగతమిచ్చారు. శ్రీ దొకా కర్మాగారం పనిచేస్తున్న తీరును శ్లాఘించారు. భారత-జపాన్ దేశాల వ్యాపారానికి ఈ కర్మాగారం గొప్ప ఉదాహరణ అన్నారు.

యు. పి. శాసన సభ్యుల ప్రమాణ స్వీకరణ

లక్నో, మార్చి 15

ఐదుగురు ముస్లిం శాసన సభ్యులు ఉత్తరప్రదేశ్ శాసన సభ్యులుగా నేడు ఉదయం హిందీలో ప్రమాణ స్వీకారం చేయడానికి తిరస్కరించారు. తమ మాతృభాష ఉర్దూలో ప్రమాణ స్వీకారం చేయడానికి అనుమతించాలని కోరారు.

క్రొత్తగా ఎన్నికైన శాసన సభ్యులు ప్రమాణ స్వీకారం చేయడం నేటి ఉదయం ప్రారంభమైంది.

సచివాలయంలో 5 రోజుల పనివారం

తమిళనాడు ప్రభుత్వ యోచన

మద్రాసు, మార్చి 16

రాష్ట్ర సచివాలయంలో "5 రోజుల పని వారాన్ని" ప్రవేశపెట్టవలసిందిగా వుద్యోగుల సంఘం చేసిన సూచనను పరిశీలిస్తున్నట్లు తమిళనాడు శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నిన్న తెలియ జేశారు.

"5 రోజుల పని వారాన్ని" ప్రవేశపెడితే ప్రభుత్వ కార్యాలయాలలో పైళ్ల పెండింగ్ పడే ప్రమాద మున్నదిగనుక ఈ విషయాన్ని గూర్చి చాలా జాగ్రత్తగా పరిశీలించవలసి వుందని ఒక ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

మహిళా వుద్యోగుల పిల్లలకోసం సచివాలయంలో ఏర్పాటు చేస్తున్న క్రెచ్‌ని ప్రారంభిస్తారా అని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ టి. మార్టిన్ ప్రశ్నించగా సద్యుడు గొల్లున నవ్వారు. అలాంటి ప్రతిపాదన ఏదీ లేదని ముఖ్యమంత్రి సమాధాన మిచ్చారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగులవలెనే, రాష్ట్ర ఉద్యోగుల కరువుభత్యాన్ని వేతనంలో కలిపే విషయం ప్రభుత్వ పరిశీలనలో వున్నదని శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఆర్థిక మంత్రి శ్రీ కె. ఎ. మతియుజగన్ తెలియచేశారు. ఈ విషయాన్నిగూర్చి సచివాలయ వుద్యోగుల సంఘాన్నుండి ఒక ప్రతిపాదన వచ్చినట్లు తెలిపారు. ఆ విధంగా కలుపుట వల్ల ప్రభుత్వ ఉద్యోగులకు ఎలాంటి లాభాలు కలుగుతాయనే విషయాన్ని ప్రభుత్వమిచ్చుకు చెప్పలేదన్నారు.

కరువుభత్యాన్ని జీతంలో కలిపినందువల్ల లాభాలకంటే నష్టాలే రావచ్చునని తాను భయపడుతున్నానని, అందువల్ల అనేక విషయాలను సాకల్యంగా పరిశీలించవలసి వున్నదని తెలియజేశారు.

ఉత్తరప్రదేశ్‌లో మామిడిపళ్ళు అధికోత్పత్తి

లక్నో, మార్చి 15

ఉత్తరప్రదేశ్‌లో ఈ సంవత్సరము 20 లక్షల మణుగుల మామిడిపళ్లు పండగలవని శాస్త్రీయ అంచనాల ప్రకారం తెలుస్తూంది. గత సంవత్సరం 10 లక్షల మణుగుల మామిడిపళ్ళుమాత్రమే పండినవి. రాష్ట్రంలో 1 లక్ష 50 వేల ఎకరాలలో మామిడిపళ్ళను పండించుచున్నారు.

88 శాతం పళ్లు రాష్ట్రంలోనే వాడుతారు. తక్కిన 12 శాతం యితర రాష్ట్రాలకు ఎగుమతిచేస్తారు.

ప్రభుత్వరంగ పరిశ్రమలలో

ఉద్యోగ నియామక విధాన రూప కల్పనకు సదస్సు

మంత్రి హామీ

న్యూఢిల్లీ, మార్చి 15

ప్రభుత్వ రంగ పరిశ్రమల ఉద్యోగాలలో చేర్చుకునే విషయమై ఒకవిధానాన్నిరూపొందించేందుకు ట్రేడ్‌యూనియన్‌చే ప్రతినిధుల సదస్సును ఏర్పాటు చేయాలనే సూచనను పరిశీలిస్తానని పరిశ్రమల అభివృద్ధి శాఖామంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నేడు రాజ్యసభలో చెప్పారు.

ప్రభుత్వరంగ పరిశ్రమల ఉద్యోగవిధానాలపై రెండుగంటలపాటు జరిగినవర్కకు సమాధానమిస్తూ, ఈ విషయమై కార్మిక మంత్రితో సంప్రదించటం జరవగలనని అన్నారు. అవసరమయితే ప్రభుత్వం తన విధానాలను మార్చుకుంటుందని ఆయన హామీ యిచ్చారు.

వర్కలో పాల్గొన్న కమ్యూనిస్టు నాయకులు శ్రీ భూపేష్‌గుప్తా ప్రసంగిస్తూ, పెరుగుతున్న నిరుద్యోగం. ప్రాంతీయ అసమానతలను దృష్టిలోపెట్టుకుని, ప్రభుత్వ రంగ పరిశ్రమల ఉద్యోగ విషయాలలో ఒక విధానాన్ని రూపొందించేందుకు అఖిల భారత ట్రేడ్ యూనియన్ ప్రతినిధుల సదస్సును ఏర్పాటు చేయాలని సూచించారు.

ఉద్యోగ అవకాశాలు కల్పించే పరిశ్రమలను దేశమంతటా ప్రారంభించాలని ఆయన సూచించారు. జీవిత భీమా కార్పొరేషన్‌లో ప్రవేశపెట్టనున్న ఆటోమేషన్ పద్ధతికి స్వస్తి చెప్పాలని ఆయన అన్నారు.

తరువాత శ్రీ బాలచంద్ర మీనన్ (కమ్యూనిస్టు) మాట్లాడుతూ, కేంద్ర రంగ పరిశ్రమలలో నిపుణతలేని ఉద్యోగాలలో స్థానికులకు ప్రాధాన్యత యివ్వాలని అన్నారు.

ప్రభుత్వరంగ పరిశ్రమలలో జనరల్ మేనేజర్‌గా పనిచేస్తున్న వ్యక్తి రాష్ట్రానికి చెందిన వారికి ఉద్యోగాలలో అధిక ప్రాధాన్యత యివ్వటం జరుగుతుందని అనేక మంది సభ్యులు ఆరోపించారు.

ఉద్యోగుల వేతనాలు పరిశ్రమల ఉత్పత్తితో సంధానం చేయాలని శ్రీ యం. పి. భార్గవా (కాం) సూచించారు.

అవసరమైన సూచనలు చేసినప్పటికి నైపుణ్యంగల స్థానికులకు ప్రాధాన్యత యివ్వటం జరగటం లేదని వర్కను ప్రారంభించిన శ్రీ బంకాబిహారీదాసు (సి.యస్.పి.) అన్నారు.

ఉద్యోగులలో స్థానికులకు ప్రాధాన్యత యివ్వనందుకు అన్ని పక్షాల సభ్యులు తీవ్రంగా విమర్శించారు.

ప్రమోద్‌దాస్‌గుప్తా వైఖరికి పార్టీలో వ్యతిరేకత

కలకత్తా, మార్చి 12

వచ్చిన బెంగాల్ మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ ప్రమోద్‌దాస్ గుప్తా వైఖరి వారి పార్టీ నాయకత్వానికి కలవరాన్ని కలిగించింది. ఈ మధ్య ఆయన మాట్లాడిన తీరు వారి పార్టీ వైఖరికి భిన్నంగా నుహోదాకు తగినట్లుగాను లేదు.

ఈమధ్య సమావేశమైనవారి రాష్ట్ర పార్టీ కార్యవర్గ సమావేశంలో శ్రీ దాస్ గుప్తా ధోరణులను ఎలా అరికట్టడమా అనేది అలోచించినట్లు వారి పార్టీ వర్గాలద్వారా తెలియవచ్చింది.

కాను హోంమంత్రిగా రాష్ట్రంలోవుంటే యీపాటికి సంఘ విద్రోహియైన కేంద్ర మంత్రి చావన్‌ను అరెస్టుచేసి వుండేవాడినని ప్రకటించడంతో ఆయనపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని వారి పార్టీ తలపెట్టినట్లు తెలియవచ్చింది.

మార్చి 6వ తేదీన శాసన సభలో గవర్నరు మంత్రివర్గ పూర్తి పాలాన్ని చదవకపోతే ఫెరావో చేయాలని చెప్పిన సూచన కూడా శ్రీ గుప్తా స్వంత అభిప్రాయమే! అయన వాదాన్ని శ్రీ జ్యోతిబాసు, శ్రీ కోనార్‌లు తీవ్రంగా వ్యతిరేకించారు. తమ పార్టీ శాసన సభ్యులు అత్యధికంగా ఆయనపై భగ్గుమని వ్యతిరేకించారు.

మార్క్సిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సుందర్యయ్య కూడా శ్రీ దాస్‌గుప్తాకు ఒక వోట్ వచ్చినట్లు తెలుస్తూంది. దాని లో కొంత సంయమన వైఖరి అవలంబించమని చెప్పినట్లు తెలుస్తున్నది

తన పార్టీ సహచరులకు తెలియకుండానే శ్రీ దాస్‌గుప్తా ఐక్యసంఘటన భాగస్వామ్యమైన కమ్యూనిస్టుపార్టీపై మార్చి 9 వ తేదీ బహిరంగసభలో పైచందలపహూనుకున్నాడు. కాంగ్రెసువారు యిప్పుడు కమ్యూనిస్టుపార్టీలోను, బంగ్లా కాంగ్రెసులోను, పార్శ్వద్వారాలలో దేశం ఆహార రంగంలో అభివృద్ధి సాధించుటకు ఈ పన్ను ఆటంకమని వారు వాదించారు.

గత రెండు సంవత్సరములలోనే రైతులు కొంత ఆదాయాన్ని పొందారని, యింతలోనే వారిపై ఈ విధంగా భారాన్నిమోపటం అన్యాయమని వాదించారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే 1,500 కోట్లను ఆ ప్రాంతాలలోనే గృహ నిర్మాణాలకు, కాలువల త్రవ్వకాలకు చిన్న పరిశ్రమలు స్థాపించుటకు వినియోగించాలని కొంతమంది మంత్రులు సూచించారు.

అస్సాం రైఫిల్స్‌తో యుద్ధానికి దిగిన నాగా విద్రోహులు

కొహిమా, మార్చి 16

గత మంగళవారంనాడు నాగాలాండ్‌లో అస్సాం రైఫిల్స్ సైనికులపై కాల్పులు సాగించిన 200 మంది నాగా విద్రోహులు చైనా శిక్షణలో పొందినవారేనని, నాగాలాండ్ ప్రభుత్వ వర్గాలు నిన్న స్పష్టీకరించినాయి.

చైనాలో శిక్షణ పొందిన వీరంతా ఫిజో అనుకూలవర్గానికి చెందిన మావో అంగామీ నాయకత్వానికి చెందినవారే నని ప్రభుత్వ అధికారులు తెలియజేశారు.

ఇంఫాల్‌సమీపంలోని కాల్పాహోరా వంతెనను పేల్చివేయడానికి కుట్ర పన్నినట్టుగా పట్టుబడిన ఒక నాగా విద్రోహి అంగీకరించాడు.

నాగాలాండ్‌లో సార్వత్రిక ఎన్నికలు జరుగుతూ వుండగా రంగపహార్ సమీపంలో ఒక ప్రయాణీకుల రైలుకు బాంబు పెట్టాలని కూడా కుట్రపన్నినట్టు పట్టుబడిన నాగా విద్రోహి అంగీకరించాడు.

అస్సాం రైఫిల్స్ దళంతో నాగ విద్రోహులు పోరుకు దిగిన సందర్భంలో రైఫిల్స్‌కు చెందిన ఒక సైనికుడు మరణించాడని, ముగ్గురు గాయపడ్డారని, ఆరుగురు కనబడటంలేదని అధికారులు పేర్కొన్నారు.

టిటో ఎన్నిక

యుగోస్లావ్ కమ్యూనిస్టులీగ్ అధ్యక్షుడుగా

బెల్‌గ్రేడ్, మార్చి 15

యుగోస్లావియా కమ్యూనిస్టులీగ్ అధ్యక్షుడుగా టిటో తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

సోవియట్ రక్షణ మంత్రి స్వదేశపయనం

న్యూఢిల్లీ, మార్చి 15

సోవియట్ రక్షణ మంత్రి గ్రెచ్‌కో తిరిగి స్వదేశం వెళ్ళారని పాకిస్తాన్ రేడియో తెలిపింది.

ఆయన పాకిస్తాన్‌లో తన కార్యక్రమాలు రద్దుచేసుకున్నారు.

రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితికి కాంగ్రెస్ దే బాధ్యత

గుంటూరు బహిరంగసభలో శ్రీ చండ్ర రాజేశ్వరరావు స్పష్టీకరణ

గుంటూరు, మార్చి 15

"ఆంధ్ర-తెలంగాణా ప్రజల మధ్య విభేదాలు పెంపొందటానికి. రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులు ఏర్పడడానికి కాంగ్రెసు నాయకులే కారణమ"ని భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు నేడు విమర్శించారు.

నేడు గుంటూరుపట్టణ కమ్యూనిస్టు సమితి ఆధ్వర్యాన ఈరోజు గాంధీ పార్కులో ఏర్పాటయిన బహిరంగసభలో ప్రసంగిస్తూ, కాంగ్రెసు నాయకులు తమస్వార్థంకొరకు ప్రజామధ్య వైషమ్యాలను సృష్టించారని అన్నారు.

ఆంధ్ర-తెలంగాణా ప్రజలమధ్య ప్రస్తుతం వున్న విభేదాల పరిష్కారానికి ప్రజాతంత్రశక్తులు, వామపక్షపార్టీలు ప్రధానంగా కృషిచేయాలని శ్రీ రాజేశ్వరరావు పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి రాష్ట్రాన్ని పాలించే హక్కులేదని ఆయన అన్నారు.

కాంగ్రెస్ అసమర్థయాల దర్యాప్తు కమిటీలు

న్యూఢిల్లీ, మార్చి 15

బీహార్, పశ్చిమబెంగాల్, పంజాబ్ ఉత్తరప్రదేశ్ మధ్యంతర ఎన్నికలలో కాంగ్రెస్‌కు సంభవించిన అపజయాలకుకారణాలపై విచారణ జరిపించడానికి నాలుగు కమిటీలను ఏర్పాటు చేసినట్లు కాంగ్రెస్ అధ్యక్షుడు నిజలింగప్ప నేడిక్కడ ప్రకటించారు.

పడవ మునిగి 10 మంది మృతి

మాంఘీర్, మార్చి 16

మాంఘీర్‌కు 25 మైళ్ళ దూరంలో బాక్ హాల్ వద్ద గంగానదిలో పడవ మునిగి 10 మంది, యెక్కువగా పిల్లలు. మరణించినట్లు తెలుస్తున్నది.

అధికంగా మనుష్యులను యెక్కించడంతో ఈ దుస్సంఘటన జరిగింది.

కుటుంబ నియంత్రణ చికిత్సలో కృష్ణాజిల్లా బ్లాకుల వెనుకబాటు

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, మార్చి 16

కుటుంబనియంత్రణ పథకాల క్రింద ఈ సంవత్సరం కృష్ణాజిల్లాలో ఆస్పత్రులకు స్టెరిలైజేషన్ చికిత్స విషయమై ఏర్పరచిన ధ్యేయంలో కొన్ని బ్లాకులు, చాలాబ్లాక్ ఆస్పత్రులు చాలా వెనకబడ్డాయని నిన్న ఇక్కడ జరిగిన జిల్లాస్థాయి ఆరోగ్య శాఖాధికార్ల సమావేశంలో వెల్లడైనట్లు తెలుస్తున్నది.

1968 ఏప్రిల్ 1 నుండి 1969 డిసెంబరు 28 వరకు వివిధ ఆస్పత్రులు జరిపిన కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు ఇతర చికిత్సల వివరాలను గురించి నిన్నటి సమావేశంలో చర్చించారు.

బ్లాక్‌వారీ ఆస్పత్రులలో 5 బ్లాకులలో కొంతవరకు సంతృప్తికరంగా పని జరిగినా మిగిలిన 12 బ్లాకులు చాలా వెనకబడి ఉన్నాయి.

మున్సిపాలిటీలలో విజయవాడ మున్సిపాలిటీ 3,295 స్టెరిలైజేషన్లు చేయాల్సిఉండగా 1265 చేయగల్గింది.

అయితే బందరులో 1019, గుడివాడలో 824 జరగాల్సి ఉండగా కనీసం ఒక్క స్టెరిలైజేషన్ కూడా జరగలేదని తెలియవచ్చింది.

ఐ. యు. సి. డి. పథకాలలో జిల్లా లక్ష్యంలో 90 శాతం వెనకబడిపోయారు. మొత్తంపై 3 000 ఇన్‌స్పెక్షన్లు జరగాలి. ఈ 11 నెలల్లోను 361 మాత్రమే జరిపారు.

పట్టణ ప్రాంత కుటుంబ నియంత్రణ క్లినిక్‌లలో కైకలూరు 1216 చేయాల్సి ఉండగా 5 మాత్రమే స్టెరిలైజేషన్లు జరిగాయి. బందరులో 2123 లక్ష్యానికి 353 మాత్రమే సాధించారని చెప్పబడింది.

విజయవాడలో 2450 స్టెరిలైజేషన్లకు 274 మాత్రమే పూర్తయాయి.

జగ్గయ్యపేటలో 516 స్టెరిలైజేషన్లకు 135 జరిగాయి, గన్నవరంలో 1016 లక్ష్యానికి 163 నిర్వర్తించారు.

ఈ సంవత్సరం జిల్లాలో స్టెరిలైజేషన్ల లక్ష్యం 14500 ఉండగా ఇప్పటికి 10261 మాత్రమే పూర్తిచేశారు. ఇందులో 684 స్టెరిలైజేషన్లు ప్రైవేటు డాక్టర్లు జరిపినవి.

ప్రభుత్వరంగ పెట్టుబడులు

[1 వ పేజీ తరువాయి]

(యురేనియం. మూనె, ఎరువులతోబాటు).

ఢిల్లీ : ముఖ్యంగా హోటళ్ళు, క్రిమిసంహారక ఔషధాల తయారీవంటి లఘు పరిశ్రమలు.

ప్రభుత్వ రంగంలో 80 బ్రహ్మాండమైన పరిశ్రమలు గతంలో స్థాపింపబడినప్పటికీ, యిటీవల వచ్చిన ఆర్థిక మాంద్యం వలితంగా అయా పరిశ్రమల్లో శక్తి మేరకు ఉత్పత్తి జరగటంలేదని ఆర్థికశాఖ సమీక్ష వెల్లడించింది.

ఉత్పాదకశక్తి వినియోగం 1967-68 లో కనిష్ట శాతం 4. గరిష్ట శాతం 104 ఉందని కూడా మరో సమీక్ష తెలియజేసింది.

సర్జికల్ పరికరాల పరిశ్రమకు 21 లక్షల ఉత్పాదకశక్తి ఉండగా 78.998 పరికరాలు మాత్రమే, కేవలం 4 శాతం మాత్రమే తయారయ్యాయి.

అయితే మూనె యిద్దరి కర్మాగారాల ఉత్పత్తి విషయంలో గొప్ప అభివృద్ధి కనబడిందనీ, బరోనీ 81 శాతం ఉత్పత్తిని, గౌహతి 104 శాతం ఉత్పత్తిని సాధించాయి.

హెవీ యింజనీరింగ్ కార్పొరేషన్ ఉత్పాదకశక్తి 10 నుండి 51 శాతం, ఉక్కుఉత్పాదకశక్తి 64 నుండి 85 శాతంవినియోగించుకోవడం దీనికూడా ఆ సమీక్ష తెలియజేసింది.

ప్రజల కనీస అవసరాలు తీర్చడానికి తిరిగి గడువు

ప్రణాళికా సంఘానికి కేంద్ర మంత్రివర్గ సూచన

న్యూఢిల్లీ, మార్చి 16

దేశంలోని ప్రజలకు ఆహారం, బట్టలు, గృహవసతి మొదలగు కనీస అవసరాలను సమకూర్చుటకు ఒక గడువును నిర్ణయించ వలసిందిగా నిన్న జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం ప్రణాళికా సంఘానికి సూచించింది. మంత్రివర్గం నాల్గవ ప్రణాళికా ముసాయిదా గురించి ఒకరోజంతా చర్చించింది.

1964 లో భువనేశ్వర్ కాంగ్రెస్ మహాసభలో నిర్ణయించినట్లుగా 1976 లోపల ధ్యేయాన్ని సాధించలేకపోతే, మరి యెంత కాలానికి నిర్ణయించ వలసిందిగా కొందరు సీనియర్ మంత్రులు సూచించారు.

సోషలిస్టు సమాజాన్ని అతి త్వరలో నిర్మించాలన్న ప్రభుత్వ భావాలను ప్రణాళిక వ్యక్తపరచటంలేదని కొందరు సభ్యులు విమర్శించారు.

ప్రణాళిక ప్రథమాధ్యాయాలను ప్రజలలో అత్యంత వుత్సాహాన్ని కలుగజేసే విధంగా తిరిగి రూపొందించటానికి నిశ్చయించారు. నిన్న 5 గంటలపాటు జరిగిన ఈ చర్చలు పూర్తికాలేదు. తిరిగి ఈ రోజు జరుపుతారు.

ప్రజలకు కనీస సౌకర్యాలను కలుగజేయుటకు గడువు నిర్

పోరాటం కొనసాగింపుకు అవామీలీగ్ నిర్ణయం

—ముజిబుర్‌రహమాన్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 15

అధ్యక్షులు అయూబ్‌ఖాన్ సూచించిన వయోజన ఓటింగ్ పద్ధతిలో దేశానికి పార్లమెంటరీ ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే ప్రతిపాదనను జాతీయ అసెంబ్లీలో బలపరుస్తూనే, తమపార్టీ ఆరు సూత్రాల ప్రణాళికను, విద్యార్థి కార్యాచరణ కమిటీ 16 సూత్రాల ప్రణాళికను, అమలు పరచటానికి, తూర్పు పాకిస్తాన్‌కు స్వతంత్ర ప్రతపత్తిని సంపాదించటానికి పోరాటాన్ని కొనసాగిస్తూందని అవామీలీగ్ నాయకుడు ముజిబుర్ రహమాన్ ప్రకటించినట్లు పాకిస్తాన్ రేడియో తెలియజేసింది.

రావల్పిండిలో జరిగిన రౌండుటేబుల్ సమావేశంలో పాల్గొని తిరిగివచ్చిన అనంతరం తన యింటిముందు గుమిగూడిన ప్రజలతో ముజిబుర్ రహ్మాన్ మాట్లాడుతూ సమావేశంలో పాల్గొన్న అన్ని పార్టీలు తమ పార్టీని బలపరిచినట్లయితే శ్రీ అయూబ్‌ఖాన్ తన పార్టీప్రణాళికను ఆమోదించేవాడని తెలియచేశారు.

చర్చలలో పాల్గొని తూర్పు పాకిస్తాన్‌కు పోతూ పోతూ ఆగినప్పుడు పత్రికా వారితోమాట్లాడుతూ రాజ్యాంగాన్ని సవరించగలమేగాని తొలగించలేమని తెలియచేశారు.

సైనిక చట్టంద్వారా మాత్రమే రాజ్యాంగాన్ని కూలద్రోయటము వీలుంటుందన్నారు. పదవినవ్వలోనున్న శ్రీ అయూబ్ ప్రభుత్వం జాతివమణకు అంగీకరించలేదు గనుక పాకిస్తాన్‌లో సైనిక తిరుగుబాటు తప్పదని అందనాపేసే వారిని హెచ్చరించారు.

ఎక్కువ జనాభాగల తూర్పు పాకిస్తాన్. సంపదలతో తులతూగుతున్న పశ్చిమ పాకిస్తాన్ మధ్య నున్న తగవులు పెచ్చు పెరిగా యున్నాయి.

ప్రజాతంత్ర కార్యాచరణ కమిటీనుండి తానుతొలగిన తరువాత మతకల్లోలాలు పెచ్చు పెరగవచ్చునని అన్నారు మతోన్మాదులపై జమాత్ ఇ ఇస్లామ్ పార్టీ అధ్యక్షులు కొందరు వామపక్షవిద్యార్థులతో పశ్చిమప్రాంతంలో తలపడి కల్లోలాలు లేవదీశారన్నారు.

చర్చలలో శ్రీ రహమాన్ అనుసరించిన విధానాన్ని తక్కా విద్యార్థులు అభినందించారు. బెంగాలీ కోర్కెలను తిప్పుటకు ఎలాంటి ప్రయత్నాలు చేయనందులకు బెంగాల్ రాజకీయవేత్తలు శ్రీ రహమాన్‌ను హెచ్చరించారు.

తూర్పు పాకిస్తాన్ స్వతంత్ర ప్రతిపత్తిని అంగీకారాన్ని వ్యతిరేకించినందుకు మౌలానా మోదూదిని విద్యార్థులు నిందించారు. రాజ్యాంగ సవరణలను కొన్నింటిని త్వరలో ప్రతిపాదించనున్నట్లు శ్రీ రహమాన్ అన్నారు.

3 ఎకరాలలోపు శిస్తు రద్దు

శ్రీ అజయ్ ముఖర్జీ ప్రకటన

కలకత్తా, మార్చి 15

పశ్చిమ బెంగాల్‌లో మూడు ఎకరాల భూకమతాలపై భూమిశిస్తు రద్దు చేయబడుతుందని రాష్ట్ర శాసనమండలిలో ముఖ్యమంత్రి శ్రీ అజయముఖర్జీ చెప్పారు.

1967 ఓటు ఆన్ అకౌంటు బిల్లుపై జరిగిన చర్చకు సమాధానం యిస్తూ ఈ విషయం చెప్పారు.

మూన్ ప్రశంసించారని. కాని తనపార్టీ ప్రణాళికనుకూడా అమలుపరిచారనే అసక్తిమాయి చానీ అన్నారు. శ్రీ అయూబ్‌ఖాన్ శ్రీ ప్రతిపక్షనేతకు చెందిన నాయకులను ఆహ్వానించి రౌండుటేబుల్ సమావేశంలో కుదిరిన ఒప్పందం మేరకు నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిపే విషయం చర్చించినట్లు ఆయన తెలిపారు. నేను జరిగిన చర్చలలో ఎలాంటి అభిప్రాయభేదాలు రాలేవని తెలియ జేశారు.

తూర్పు పాకిస్తాన్ ప్రజల కోర్కెలు పట్ల పశ్చిమ పాకిస్తాన్ ప్రజలకు సానుభూతి వున్నదని శ్రీ రహమాన్ అన్నారు.

భషానీ హెచ్చరిక

న్యూఢిల్లీ మార్చి 15

తూర్పుపాక్ ప్రాంతీయ స్వతంత్ర ప్రతిపత్తితోపాటు తమ పార్టీ డిమాండ్లన్నింటిని అమోదించని ఎడలో అంతర్యుద్ధం ప్రారంభించబడుతుందని తూర్పు పాకిస్తాన్ నేషనల్ అవామీపార్టీ నాయకుడు శ్రీ మౌలానా భషానీ హెచ్చరించినట్లు తెలియవచ్చింది.

తూర్పుపాక్‌కు ప్రాంతీయ స్వయం ప్రతిపత్తి, జనాభా ప్రాతిపదికపై ప్రాతినిధ్యం. దేనిని రాష్ట్రాలుగా విభజించడం లేదా సమాఖ్య పద్ధతిలో ప్రభుత్వం ఏర్పడటం తప్పదని అన్నారు.

క్రొత్తపన్నుల విధింపుకు రాజ్యసభలో వ్యతిరేకత

న్యూఢిల్లీ, మార్చి 15

బడ్జెట్‌లోటును పూడ్చడానికి కొత్తపన్నులు వేసే బదులు పరిపాలనా వ్యవహారాలలో యిప్పుడుచేస్తున్న వృధా ఖర్చును తగ్గించవలసిందిగా నేడు రాజ్యసభలో అనేకమంది కాంగ్రెస్, ప్రతిపక్షసభ్యులు సూచన చేశారు.

సాధారణ బడ్జెటుపై జరిగిన చర్చలో పలువురు సభ్యులు పాల్గొన్నారు.

వృధాఖర్చు పూర్తిగా తగ్గించక పోయినా కొంత వరకు తగ్గిస్తే అవసరాన పన్నులు వేయవలసిన అవసరం వుండదని అన్నారు.

స్వతంత్రపార్టీకి చెందిన మోహన్ లాల్ మాట్లాడుతూ. ప్రభుత్వ రంగ పరిశ్రమలు సహేతుకమైన లాభాలు సంపాయించ లేక పోతున్నాయనీ. అందువల్ల వాటిని విస్తరించవలసిన అవసరంలేదంటూ ప్రసంగించారు.

ఎరువులమీద పన్నులు వెయ్యడాన్ని బిహార్ దాస్ (పి. యస్. పి.) బి. పి. జైన్ (కాం) బి. యల్. మండల్ (యస్. యస్. పి.) వ్యతిరేకించారు.

హోమ్ ఆఫీసు మంత్రిగా పని చేసిన ఎ. పి జైన్ ప్రసంగిస్తూ వ్యవసాయ సంపద పన్ను విధించడానికి కేంద్రానికి ఏమి అధికారం వుందని అన్నారు

శ్రీ దాస్, శ్రీ మండల్ ప్రసంగిస్తూ వంటదారపై పన్ను విధించడాన్ని వ్యతిరేకించారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ కౌల్ ప్రసంగిస్తూ యిది పోషరిస్టు బడ్జెట్ కాని. ఎట్టుబడిదారీ బడ్జెట్‌నని కాదని అన్నారు.

డి. యు. కె. సభ్యుడు శ్రీ సోమసుందర్ మాట్లాడుతూ ప్రజలమీద పన్నులు విధించే కంటే కేంద్రం కొన్ని మంత్రిత్వ శాఖలను తగ్గించడం మంచిదని అన్నారు.

అవినీతి నేరంపై శిక్షలు

హైదరాబాదు మార్చి 15

అవినీతి ఆరోపణలపై 1968 సంవత్సరం ఇత్తార్థంలో ఈ క్రింది అధికారులకు శిక్షలు విధించినట్లు సమాచారశాఖ విడుదల చేసిన పత్రికా ప్రకటనలో వుంది.

ఒకప్రభుత్వ ఆయుర్వేద కాలేజీ సీనియర్ లెక్చరర్, కోఆపరేటివ్ డిపార్టుమెంటు డిప్యూటీ రిజిస్ట్రార్‌లను సర్వీసునుండి తొలగించారు.

ఒక అసిస్టెంట్ ఇంజనీర్‌పై నేరం రుజువైంది. అతనికి రెండు సంవత్సరాల కఠిన శిక్ష. రు. 200 జరిమానా విధించారు. జరిమానా చెల్లించని ఎడలో మరో ఆరు నెలలు కఠినశిక్ష అనుభవించవలసివుంటుంది.

ఒక అసిస్టెంటు ఇంజనీరుకు (రోడ్లు, భవనాలు). ఒక తహశీల్దారుకు పంచనులో కోతలు విధించబడ్డాయి. ఒక జిల్లా పంచాయతీ ఆఫీసరు, అసిస్టెంటు ఇంజనీరును అభిశంసించడం జరిగింది.

మార్కాపురం తాలూకాలో మంచినీటి ఎద్దడి

హైదరాబాద్, మార్చి 15

మార్కాపురం తాలూకాలో మంచినీటి ఎద్దడిని గురించి ఎడతెగక చేసిన విజ్ఞప్తులను నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ పై ఖరిపై శాసన సభ్యులు శ్రీ పూల సుబ్బయ్య ఈ క్రింది పత్రికా ప్రకటన చేస్తున్నారు:

గత నెల రోజులుగా మార్కాపురం తాలూకాలోని గుండ్లపల్లి, నరసాయపాలెం కొలుకుల మల్లంపేట, గజ్జలకొండ వగైరా గ్రామాలు మంచినీటి యెద్దడికి గురియైనవి. గత 3 సంవత్సరాలుగా కరువుతో పాటుగా మంచినీటి కరువు యేర్పడి ప్రజలు నానా యాతనాలు పడుతున్నారు. కొన్ని గ్రామాలలో బావులను లోతు చేయడానికి రిగ్గులమినహా మరేమీ దిక్కులేదు ఈ విషయం గ్రామపరిషత్ సంఘాలనే కర్నూలు ఆర్. డి. ఓకు తెలియచేశారు. రిగ్గులు త్వరలోనే వస్తాయని చెప్పారు

"అసెంబ్లీలో మంచినీటి విషయమైప్రస్తావన లేవదీశాము అంతేగాక అయ్యగారుమాలనుండి ప్రత్యేకముగా టెలిఫోన్ మెసేజ్ కౌన్సిలర్ నుండి టెలిగ్రాములు వచ్చాయి. ఈ టెలిగ్రాంలను జతపరచి రిచి 7 వ తేదీన రెవిన్యూ మంత్రిగారికి ఒక లేఖ వ్రాశాను. మంత్రిగారు వెంటనే దర్యాప్తు తీసుకోవలసినదిగా రెవిన్యూ బోర్డు సెక్రటరీ గారికి వ్రాశాను. నేను రెవిన్యూ బోర్డుకు పోయి సెక్రటరీగారిని అడుగగా దర్యాప్తు తీసుకొన్నామని రిగ్గులను మార్కాపురం తరలించామని తెలియజేశారు.

ఈ పరిస్థితి గిద్దలూరు, నాగర. బుమ్మలూరు ప్రాంతాలలో తీవ్రంగావుంది. ఈ సమస్య రాష్ట్ర సమస్యగా తయారైంది. కాన ప్రభుత్వం వెంటనే అప్రమత్తతతో రిగ్గులను అయా ప్రాంతాలకు పంపనియెడల తీవ్ర పరిణామాలు మంచినీటికి యేర్పడుతుందని తెలియజేశారు.

లోటు ఆర్థిక విధానం దురదృష్టకరం

ఐదవ ఆర్థిక కమిషన్ ఛైర్మన్ ప్రకటన

అహ్మదాబాద్, మార్చి 16

దాదాపుగా అన్ని రాష్ట్రాలు లోటు ఆర్థిక వ్యవస్థకు పాల్పడాలని భావించుకొంటే దరదృష్టకరం. దీనిపట్ల మనం అసంతృప్తి చెందుతున్నామని ఐదవ ఆర్థిక కమిషన్ ఛైర్మన్ శ్రీ మహావీర త్యాగి నిన్న ఇక్కడ పేర్కొన్నారు

కృత్రిమంగా లోటును కలుగజేసే ఉద్దేశంతో కొన్ని రాష్ట్రాలు భారీఎత్తున ప్రణాళికలు రూపొందించాయని కొందరు పత్రికా విలేకరులు పేర్కొనగా, ఈ సమస్య లన్నింటినీ ఆర్థిక కమిషన్ పరిశీలిస్తుందని శ్రీత్యాగి తెలియజేశారు.

అన్ని రాష్ట్రాలు లోటుబడ్జెటును చూపించాయి. లోటు బడ్జెటు ఏర్పడుతే ప్రతి రాష్ట్రాన్ని పరిశీలించవలసి వుంది. కమిషన్ ప్రస్తుతం ఈ సమస్యపై వివిధ రాష్ట్రాలతో చర్చలు జరుపుతున్నదన్నారు.

అహ్మదాబాదులో రెండు రోజులు వర్క్ షాప్ జరిపిన అనంతరం ఒక పత్రికా విలేకర్ల సమావేశంలో ప్రసంగిస్తూ రాష్ట్ర ఆదాయాల ప్రాతిపదికపై విధుల కేటాయింపు జరగదని రాష్ట్రాలకు కేంద్ర సహాయం అందజేసే సమయంలో కొన్ని విధానాలను పాటించవలసి వుంటుందన్నారు.

ఆదాయాన్ని పెంచడానికి అన్ని రాష్ట్రాలు పెద్ద ఎత్తున కృషిచేసి. అనవసరపు ఖర్చులు చేయకపోయినా. కేంద్రం చిన్నచూపుచూస్తుందని అలాకాక కృత్రిమంగా పెద్దలోటు బడ్జెట్లు చూపుతున్న రాష్ట్రాలకు కేంద్రంనుండి సహాయం బాగా అందుతున్నదని కొందరువిలేకర్లు పేర్కొన్నారు. ఆర్థిక కమిషన్ వివేచిక తాత్కాలికమేనని. రాష్ట్రాలకు పూర్తి సహాయం అందుతున్న విషయం తరువాత పరిశీలించబడుతుందని శ్రీ త్యాగి తెలియజేశారు.

కాఫీ పంట బాగా అభివృద్ధి

మద్రాసు, మార్చి 16

కాఫీ ఉత్పత్తి 1968-69 సంవత్సరంలో రెండింతలు పెరగవచ్చని భారతదేశం అందనా వేస్తున్నట్లు అండర్‌లోని కామన్వెల్త్ సచివాయంలో తోటల విషయమై ప్రచురించిన నమీక్షలో చెప్పబడింది.

విజయవాడ కాం॥ మార్కెట్ వద్ద పశువులసభ

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, మార్చి 15

విజయవాడలో అతిరథోరథ అని చెప్పదగిన కాశేశ్వరరావు మార్కెట్. పెద్దపోస్టాఫీసు. హోల్‌సేల్ క్లాత్ మార్కెట్ల మధ్య గల ప్రాంతంలో నేటి సాయంత్రం 7 నుండి 7.45 వరకు బ్రహ్మాండమైన పశువుల సభ జరిగింది.

ఈప్రదర్శనలో 38 ఆవులు, ఆబోతులు దూడలు దగ్గరు దగ్గరగా ఒక్కచోటే నిలబడి ఎదురుకొని సాయంత్రంతరువరకు రాకపోకలకు అడ్డంకులు కలిగించాయి.

ఆ ప్రాంతంలోనే అయిదుగురు పోలీసులున్నారు. ఈపశువులన్నీ ఎవరివని విశాలాంధ్ర విలేకరి ఒక కాన్‌స్టేబుల్‌ను అడుగగా "ఎవరివీ కావండీ రోజూఈరీతే అలా వస్తూ ఉంటాయని ఆతడుజవాబిచ్చాడు.

తరువాత ఇద్దరు పోలీసులు క్లాత్‌మార్కెట్ గోడ ఒడ్డున ఉన్న సంచారకటీ కొట్టువాడి దగరకుపోయి "ఏరా ఇక్కడ పెడితే అర్థరూపాయివ్వాలి. సరే పావలా అయినా తగలదు లేకపోతే కొట్టు తీసెయ్ అంటూ ప్రారంభించారు.

ఆ కొట్టువాడు తానిప్పుడే బండి పెట్టానని కనీసం ఒక్కటీ కూడా అమ్మలేదనీ ప్రాధేయపడటం విశాలాంధ్ర విలేకరికి విన్పించింది.

ఇంతలో ఎవరికో పెళ్ళి ఊరేగింపు బాజా భజంత్రీలతో బాణాసంచాతో అట్టహాసంగా ఆ మార్గాన రావటంతో ఇంకా అక్కడే బైఠాయింపు నమ్మేచేస్తున్న గోగణం పశువులు ప్రారంభించాయి

విజయవాడ మార్కెట్ రోడ్ల ట్రాఫిక్ దుస్థితిక ఖ్యాతా చూడాలితప్ప మాటల్లోవర్ణించాల్సిందికాదని విజయవాడ కొత్తగావచ్చి పనిమీదవచ్చిన పెద్దమనిషితాడోలు అనటం వినిపించింది.

రాంఫల్ రాజాతో హరిహర్ సింగ్ సంప్రదింపులు

పాట్నా, మార్చి 15

బీహార్ ముఖ్యమంత్రి సర్దార్ హరిహర్ సింగ్ రాంఫల్ రాజాను నేడు కల్సుకొని కాంగ్రెసు వర్కింగ్ కమిటీ చేసిన నిర్ణయాలపై చర్చించారు.

రాంఫల్ రాజాలేకుండా బీహార్ మంత్రివర్గం ఏర్పాటు చేయాలని కాంగ్రెసు వర్కింగ్ కమిటీ నిర్ణయించిన తరువాత శ్రీ హరిహరసింగ్ మొదటి సారిగా రాజ్‌తో సమావేశమైనాడు.

మంత్రివర్గం నుండి నిష్క్రమిస్తారా అని ప్రశ్నించగా శ్రీరాజా అది ముఖ్యమంత్రి నిర్ణయించాల్సిన సమస్య గాబట్టి తన కేమీ తెలియదన్నారు.

మార్చి 21 న తన మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం చర్చకు వచ్చినప్పుడు శ్రీ రాజా విషయం ముఖ్య మంత్రి నిర్ణయిస్తారని ముఖ్య మంత్రి అనుచరుల ద్వారా తెలుస్తున్నది.

అయితే జనతా పార్టీ సహకారాన్ని ముఖ్య మంత్రి హెచ్చుగా కోరవచ్చునని తెలుస్తున్నది.

హైదరాబాదులో ఈనెల 23వ తేదీన పార్టీయేతర సదస్సు

మద్రాసు, మార్చి 16

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రస్తుత పరిస్థితి గురించి చర్చించే నిమిత్తం న్యాయవాదులు, వైద్యులు, మేధావుల పార్టీయేతర సదస్సుకు మాజీ ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ కోకా సుబ్బారావు ఈనెల 23 వ తేదీన హైదరాబాద్‌లో ప్రారంభోత్సవం చేయనున్నారు.

రేడియో

మంగళవారం మార్చి 18

శక 1890 ★ ఫాల్గుణ 27

విజయవాడ

357.1 మీ (840 కిలోసైకిళ్లు)

ఉదయం: 6.00 వందేమాతరం. ప్రసార విశేషాలు; 6.10 భక్తిరంజని - రంగనాథ స్తవం. హనుమాన్ చాలీసా; 6.40 అం. వా: 6.45 సూక్తిముక్తావళి; 6.50 పాలం పనులు; 7.00 తె. వా; 7.15 షేక్ దందూ సాహెబ్: వేణువు; 7.45 సంగీత శిక్షణ (సీనియర్లకు); 8.00 హిం. వా; 8.15 అం. వా: 8 30 వి. రామకృష్ణకాష్ఠ; 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం; 1.00 వనితావాణి: శ్రీల కార్యక్రమము; 1.30 అం. వా: 1.40 వనిడి పంటలు; 1.50 తె. వా; 2.00 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి

సాయంత్రం: 5.30 షేక్ దందూ సాహెబ్: వేణువు; 5.55 స్థానికప్రకటనలు; 6.00 అం. వా; 6.05 ప్రాం. వా; 6.15 పురాణ కాలక్షేపం (భాగవతంనుండి); 6.30 కల్పలత; 7.00 తె. వా; 7.15 పంటసీమలు; 7.45 రేడియో వార్తావాహిని; 8.00 సంస్కృతవాక్ష. మన్నీము-నేడు: ప్రసంగం; 8.15 ఢిల్లీనుండి రిలే; 8.25 గానసుధ; 8.35 ఈరోజు పార్లమెంటులో; 8.45 హిం. వా: 9.00 అం. వా; 9.15 లలిత సంగీతం; 9.30 సంక్షిప్త శబ్దచిత్రం హై. రిలే; 10.30 అం. వా; 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఎ)

405.4 మీ. (740 కిలో సైకిళ్లు)
62.50 మీ (4800 కిలో సైకిళ్లు)

ఉదయం 6.30 వందేమాతరం. మంగళ ధ్వని; 6.35 భక్తిరంజని; 7.00 తె. వా; 7.15 వి. రిలే; 7.45 సంకీర్తనం; 7.55 సూక్తిముక్తావళి; 8.00 హిం. వా; 8.15 అం. వా; 8.30 వి. రిలే; 9.00 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమము; 1.00 వనితావాణి; 1.30 అం. వా; 1.40 చిత్రసీమ; 1.50 తె. వా; 2.00 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 ప్రసార విశేషాలు; 6.00 అం. వా; 6.05 ప్రాం. వా; 6.15 ఉర్దూలో కార్యక్రమం (హైదరాబాద్ కవులు మాత్రమే); 6.25 వ్యవసాయదారులకు వార్తాప్రసారము; 6.30 గ్రామస్తుల రేడియో గోష్ఠి; 7.00 తె. వా; 7.15 పస్యవర్తనం - వి. రామారెడ్డి; 7.30 లలితసంగీతం, ఎమ్. కృష్ణరంగం; 7.45 వార్తావాహిని; 8 00 మీకు కోరిన పాటలు; 8.30 గానసుధ; 8.45 హిం. వా; (కడప. విశాఖపట్టణాలకు మాత్రమే); 9.00 అం. వా; 9.15 వాద్య సంగీతం; 9.30 చిన్నారి పాపలు సంక్షిప్త శబ్దచిత్రం; 10.30 అం. వా; 10.35 వాతావరణ సూచన; జన - గణ - మన - ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలో సైకిళ్లు)

సా॥ 5.55 నుండి రాత్రి 10.35 వరకు

శనివారములు మాత్రము

సా॥ 5.55 నుండి రాత్రి 11.05 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సైకిళ్లు)

సా॥5.55 నుండి రాత్రి 10.35 వరకు

హైదరాబాద్ (బి)

283 మీ. (1060 కిలో సైకిళ్లు)

ఉదయం: 6 30 వందేమాతరం; 6.40 అం. వా: 6.45 సుగమసంగీత్; 7.00 అంతోనీ మాత్యూస్ - వయొలిన్; 7.30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 2.00 శాస్త్రీయ సంగీత్; 2.10 ఉ. వా; 2 20 శాస్త్రీయసంగీత్; 2.30 శ్రీకార్యక్రమం (హిందీ); 3.00 సమాప్తి.

రాత్రి 8.00 ప్రసంగం (హిందీ); 8.15 రేడియో న్యూస్‌రీల్; 8.25 వాద్యసంగీత్; 8.35 ఈరోజు పార్లమెంటులో; 8.45 హిం. వా; 9.00 చిత్రపటీ సే; 9 15 ఉ. వా; 9.30 ఉర్దూలో కార్యక్రమము; 10.00 అంతోనీ మాత్యూస్ - వయొలిన్; 10.30 జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సైకిళ్లు)

ఉదయం: 6.55 వందేమాతరం. మంగళ ధ్వని: 7.00 తె. వా; 7.15 సంగీతమంజరి. అన్నపూర్ణాష్టకం, పళని సిజయుడీ; 7.30 వాద్యసంగీతం; 8 00 హిం. వా; 8.15 అం. వా; 8.30 ప్రసార సమాప్తి.

(211.3 మి 1420 కి. సైకిళ్లు)

మధ్యాహ్నం: 1.00 పాశ్చాత్యసంగీతం; 1.30 అం వా; 1.40 వాద్యగోష్ఠి; 1.50 తె. వా; 2.00 ప్రసార సమాప్తి.

211.3 మీ. (1420 కిలో సైకిళ్లు)

సాయంత్రం: 5.30 పాశ్చాత్యసంగీతం; 6.00 అం.వా; 6.05 ప్రాంతీయ కెయిరిగ్; 6.30 స్వీయకవిత: అనిసెట్టి సుబ్బారావు; 7.00 తె. వా; 7.15 గాత్రం; 7.45 చిత్రగానం; 8.15 రేడియోవార్తావాహిని ఢిల్లీ రిలే; 8 25 ఇతర ప్రాంత సంగీతం; 8 35 ఈరోజు పార్లమెంటులో; 8 45 హిం. వా; 9.00 అం. వా; 9.15 ఢిల్లీ నుండి రిలే; 9.30 పాశ్చాత్య సంగీతం; 10.30 అం. వా; 10.35 వాతావరణసూచన, జన గణ మన - ప్రసార సమాప్తి.

త్వరలో వెలువడుతోంది!
విద్యా విషయక
ఉపాధ్యాయవాణి
[తెలుగు మాసపత్రిక]
ప్రధాన సంపాదకులు:
వి. విజయరామారావు
అర్కాడ్ పేట, విజయవాడ-2

ప్రకటన రేట్లు

కవరు పేజీ 4	పూర్తి	రు. 200.00
	½	రు. 100.00
	¼	రు. 50.00
కవరు పేజీ 3	పూర్తి	రు. 150.00
	½	రు. 75.00
	¼	రు. 38.00
లోపలి పేజీ	పూర్తి	రు. 120.00
	½	రు. 60.00
	¼	రు. 30.00
కాలం 1 సెం. మీ.		రు. 2.00

EDUCATIONAL

ACCOUNT TEST ANDHRA PRADESH for Executive Officers, Subordinate Officers - Parts: I, II; P.W.D; Head-Masters&Deputy Inspectors' Test & Zilla Parishad Tests. Postal Tuition offered. Previous years Questions / Answers & Summaries also available for above Tests.
Prospectus Free. Apply to: ACCOUNT TEST INSTITUTE 12/1-B Police Commissioner's Office Road, Egmore, MADRAS-8.

ట్రాన్సిస్టర్‌ను నెలసరి రు. 10/— పాయింట్‌మీద హాయిదాలమీద హామీందండి
పరిశోధిత ఎపర్ మాడెల్ స్కూలంటి వస్తలిచిన "వాల్డ్ వాయిస్". 3 బాల్టీల్లో ప్రసారం మంచాలేకపోతేగనక అద్భుతమైన సైకిల్‌లాంప్‌లో. ప్రతి గ్రామములకు సిటీకి పంపబడును.
వ్రాయండి:
WRITE YOUR LETTER TODAY
ALLWORLD AGENCY KALYANPURA DELHI-6

బ్రేక్ డ్రమ్ములు టర్నింగ్, బ్రేక్ షూ లైనింగ్స్ వెటింగ్ గ్రైండింగ్ క్లచ్ స్ప్రింగర్‌లు. కండిషనింగ్, క్లచ్ ఫేసింగులు, రివేటింగ్, ఫ్లైవీల్, ప్రెషర్ ప్లేట్ గ్రైండింగ్ ఆధునిక యంత్రములపై చేయబడును.
అపరేటర్లకు
అందుబాటులో నుండునట్లు రేట్లు నిర్ణయించబడినవి.
శ్రీ దుర్గా డీసెల్ హౌస్
అథరైజ్డ్ మైకో - బాష్ సర్వీస్ ఏజెంట్సు.
గోపాలరెడ్డి రోడ్ :: విజయవాడ-2 ఫోన్: 4259

గొప్ప ఉగాది కానుక
ఏ
మెర్రిట్*
కుట్టు మెషీనైనా
మీదే 15/- రూపాయలకే
(బాకీ సొమ్ము సులభ వాయిదాలలో)
ఇంకా సుందరమైన
ఒక ఓవర్‌నైట్ బ్యాగ్
ఉచితం!
ప్రతి మెర్రిట్* కుట్టు మెషీన్‌తో పాటు
నగదు చెల్లించి కొన్నా సరే లేక వాయిదా
చెల్లింపు పరతులతో కొన్నా సరే



మీ సమీప సింగర్ షాపురుగాని లేక అధికారం పొందిన వ్యాపారివద్దకుగాని త్వరగా వెళ్లండి.
ఆంధ్ర ప్రదేశ్‌లో 1969 ఏప్రిల్ 15 తేదీ వరకు మాత్రమే ఈ కానుక అమలు నందుండును.
సింగర్ - మంచి వస్తువులకు పుట్టినిల్లు!
* సింగర్ కంపెనీయొక్క రెజిస్టర్డ్ ట్రేడ్‌మార్కు.
రెజిస్టర్డ్ వినియోగదారులు: సింగర్ సోయింగ్ మెషీన్ కంపెనీ.
SM 271 IL

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్: టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: వేములపల్లి శ్రీకృష్ణ. ముద్రణ: స్వతంత్ర ఆర్ట్‌ప్రింటర్స్, విజయవాడ-4.